# క్రొత్త నిబంధనలో రాజ్యము మరియు నిబంధన

మొదటి పాఠము

## క్రొత్త నిబంధన వేదాంతమును ఎందుకు అధ్యయనము చేయాలి?

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బివిల్వ్డి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్ఠింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాఠశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ........................................ 1

ప్రేరణ & అధికారం ........................................ 3

ధృవీకరణలు ........................................ 3

పండ్రెండుగురు శిష్యులు ........................................ 4

అపొస్తలులు మరియు ప్రవక్తలు ........................................ 5

క్రొత్త నిబంధన పుస్తకాలు ........................................ 5

స్పష్టతలు ........................................ 7

ప్రేరణ ........................................ 7

అధికారము ........................................ 9

కొనసాగింపులు & విచ్ఛేధములు ........................................ 13

శకము ........................................ 14

కొనసాగింపులు ........................................ 15

విచ్ఛేధములు ........................................ 16

సాంస్కృతిక ........................................ 18

కొనసాగింపులు ........................................ 18

విచ్ఛేధములు ........................................ 19

వ్యక్తిగతమైన ........................................ 21

కొనసాగింపులు ........................................ 21

విచ్ఛేధములు ........................................ 22

ముగింపు ........................................ 24





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# క్రొత్త నిబంధనలో రాజ్యము మరియు నిబంధన

మొదటి పాఠము

క్రొత్త నిబంధన వేదాంతమును ఎందుకు అధ్యయనము చేయాలి?

## ఉపోద్ఘాతము

మీరు ఎప్పుడైనా ఒక కళాకృతిని, సాహిత్యమును, ఆటను లేదా చలనచిత్రమును జాగ్రత్తగా అధ్యయనము చేస్తే, దానిని ఆస్వాదించుటకు మరియు జాగ్రత్తగా అన్వేషించుటకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుందని మీకు అర్థమౌతుంది. లోతైన అన్వేషణ అనేది అలసటతో కూడిన పని, మనకు అనుకూలమైనప్పుడు మరియు మనకు అనుకూలమైనరీతిలో చేసే పనికన్నా ఇది భిన్నంగా ఉంటుంది. కాని చివరికి, ఒక అంశాన్ని లేదా భాగమును సూక్ష్మంగా అన్వేషించుటలో వచ్చే జ్ఞానసంపదను కేవలం కొన్ని వస్తువులు మాత్రమే భర్తీ చేయగలవు అని మనకు తెలుసు.

అనేక విధాలుగా, క్రొత్త నిబంధన విషయంలో క్రీస్తు అనుచరులు తరచు ఎదుర్కొనే అనుభవం ఇది. ఈ లేఖనాలను అక్కడక్కడా మరియు అప్పుడప్పుడు చదువుట ద్వారా వచ్చే ఆనందం మనకు తెలుసు. కాని క్రొత్త నిబంధనను మరియు దాని వేదాంతశాస్త్రమును అధ్యయనము చేయుట ద్వారా వెలువడే అంతర్దృష్టులు గొప్ప సంతృప్తిని కలిగిస్తాయి.

*క్రొత్త నిబంధనలో రాజ్యము మరియు నిబంధన* అను మన పాఠ్యక్రమములో ఇది మొదటి పాఠము. ఈ పాఠ్యక్రమములో వేదాంతశాస్త్రము యొక్క సాంప్రదాయ నిర్వచనమును అనుసరించుదాము మరియు క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును గూర్చి మాట్లాడదాము, క్రొత్త నిబంధన దేవుని గూర్చి మరియు దేవునికి సంబంధించిన ఇతర అంశాలను గూర్చి ఏమి బోధిస్తుందో చూద్దాము. ఈ పాఠమునకు మనము "క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును ఎందుకు అధ్యయనము చేయాలి?" అనే పేరు పెట్టాము. ఈ పాఠంలో, క్రొత్త నిబంధన సాధారణ పరిచయమును మించి క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును జాగ్రత్తగా, లోతుగా అన్వేషించడం ఎందుకు ప్రాముఖ్యమో పరిశీలన చేద్దాము.

2 తిమోతి 2:15లో, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును అధ్యయనము చేయడానికి చాలా కష్టపడవలసిన అవసరత ఉందని అపొస్తలుడైన పౌలు పేర్కొన్నాడు. ఇక్కడ పౌలు తిమోతికు ఏమి చెప్పాడో వినండి:

> దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము (2 తిమోతి 2:15).

వాస్తవానికి, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము యొక్క అనేక కోణాలు సులభమైనవిగానే ఉన్నాయి. కాని లేఖనాలను అర్థం చేసుకోవడం అంత సులభం కాదని పౌలు స్పష్టం చేశాడు. తిమోతి "పనివానిగాను ... సత్య వాక్యమును సరిగా ఉపదేశించువానిగాను" ఉండాలి. "పనివాడు" అని అనువదించబడిన గ్రీకు పదము "*ఎర్గాటెస్,"* ఈ పదము తరచు శరీరకముగా కష్టపడి పనిచేసేవారిని సూచిస్తుంది. క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును అధ్యయనము చేయడానికి కష్టంతో కూడిన పని అవసరం అని పౌలు ఉపయోగించిన



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు, మరియుఅనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

రూపకాలంకారం సూచిస్తుంది. కానీ క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును అధ్యయనం చేయడం చాలా కష్టమైనప్పుడు, మనమెందుకు చేయాలి?

> పౌలు, తిమోతికి వ్రాసిన పత్రికలో, కేవలం కొన్ని మాటలలోనే, లేఖనాలు దేవుని ఆత్మ ద్వారా ఇవ్వబడినవి అని చెబుతాడు – అవి "దైవావేశము కలిగినవి" అని చెప్పడం ఆసక్తికరమైన విషయం — అయితే కొన్ని వాక్యాల తరువాత పౌలు తిమోతికి ఇలా చెబుతున్నాడు, దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము. లేఖనాలు వాస్తవంగా దేవునితో మనకున్న నిబంధనా సంబంధాన్ని ప్రతిబింబిస్తాయి, మనతో మాట్లాడాలని దేవుడు చొరవ తీసుకోవడం, మరియు ఆయన వాక్యముకు మనం ప్రతిస్పందించడం. మనం అర్థం చేసుకొనే భాషలో ఆయన తన వాక్యాన్ని మనకు అనుగ్రహించాడు — ఆనాటి ప్రజలకు మరియు ప్రదేశాలకు సుపరిచితమైన కళాప్రక్రియ, భాష మరియు రూపములను ఉపయోగించుటలో మానవ రచయితల ద్వారా మనతో మాట్లాడడానికి ఆయన తన్నుతాను మలచుకున్నాడు కాబట్టి — ఆ భాషను నేర్చుకొనుటకు, కళాప్రక్రియ ఎలా పనిచేస్తుందో తెలుసుకొనుటకు, చారిత్రిక కథనం కవిత్వముకు లేదా వ్యక్తిగత అనురూపతకు భిన్నంగా ఎలా ఉంటుందో తెలుసుకొనుటకు మనం కష్టపడాలి, ఎందుకంటే ఈ విభిన్న రకాలు లేఖనాలలో ఉపయోగించబడినవి. మరియు బైబిలును నైసర్గికంగా చదివే క్రమంలో, క్రొత్త నిబంధన రచయితలు తమ కాలంలో అందుబాటులో ఉండిన వివిధ విధాలను పాత నిబంధనకు ఎలా ప్రయోగించారో, ఒక నేపథ్యంలో మునుపటి వాక్యభాగాలు ఎలా ప్రయోగించబడ్డాయో తెలుసుకొనుటకు కష్టపడాలి. కాబట్టి, లేఖనములు పరిశుద్ధాత్మని ద్వారా దైవావేశముకలిగినవి అని పౌలు తిమోతికి చెప్తున్నాడు, అంతమాత్రమే కాదుగానీ తిమోతి – మరియు తిమోతివలె మనము కూడా– కష్టపడి దేవునియెదుట యోగ్యునిగా, సిగ్గుపడనక్కరలేని పనివానిగా, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను మనలను మనము దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడాలి అని చెబుతున్నాడు.
>
> — డా. గ్రెగ్ పెర్రీ

క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును మనము ఎందుకు అధ్యయనము చేయాలి అను ప్రశ్నను రెండు విధాలుగా పరిశీలన చేద్దాము. మొదటిగా, క్రొత్త నిబంధన యొక్క ప్రేరణ మరియు అధికారమును అర్థం చేసుకోవడం ఎందుకు ప్రాముఖ్యమో చూద్దాము. రెండవదిగా, క్రొత్త నిబంధన కాలముకు మరియు మన కాలముకు మధ్యనున్న కొనసాగింపులను మరియు విచ్ఛేదములను చర్చించే సవాలును పరిశీలన చేద్దాము. క్రొత్త నిబంధన యొక్క ప్రేరణ మరియు అధికారమును మొదటిగా పరిశీలన చేస్తూ ఈ రెండు అంశాలను క్షుణ్ణంగా చూద్దాము.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## ప్రేరణ & అధికారం

క్రొత్త నిబంధన యొక్క ప్రేరణ మరియు అధికారమును పరిశీలన చేయుటకు, క్రొత్త నిబంధన ప్రేరణ మరియు అధికారము కలది అను బైబిలు ధృవీకరణను ఉద్ఘాటించుదము. అటు తరువాత, "ప్రేరణ" మరియు "అధికారము" అను పదాలకు మన అర్థమేమిటో కొన్ని స్పష్టతలు ఇద్దాము. ఈ కీలకమైన క్రైస్తవ నమ్మకములకు బైబిలు ధృవీకరణలతో ఆరంభించుదము.

### ధృవీకరణలు

క్రీస్తు అనుచరులు క్రొత్త నిబందన యొక్క ప్రేరణ మరియు అధికారమును గూర్చి అధ్యయనము చేయునప్పుడెల్లా 2 తిమోతి 3:16ను ఉల్లేఖిస్తారు, అక్కడ పౌలు ఈ విధంగా వ్రాశాడు:

> దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16)

ఇక్కడ "ప్రతిలేఖనము దైవావేశము కలిగినది" లేదా గ్రీకు పదమైన "*తియొప్న్యూస్టోస్*" "దేవునిచే వెల్లడిచేయబడిన" అని అర్థమిచ్చు మాటను పౌలు చెప్పినప్పుడు ఆయన లేఖనాల ప్రేరణను గూర్చి మాట్లాడుతున్నాడని మనం గమనిస్తాము. ప్రతిలేఖనము "ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది" అని చెప్పినప్పుడు లేఖన అధికారమును కూడా ఆయన సూచిస్తున్నాడు. క్రీస్తు అనుచరులు క్రొత్త నిబంధనను గూర్చి ఏమి నమ్ముతున్నారో అర్థం చేసుకొనుటకు ఇది ఒక ప్రాముఖ్యమైన వాక్యభాగము. అయితే ఇప్పుడు 2 తిమోతి 3:15 వినండి, అక్కడ పౌలు తిమోతికి ఇలా చెప్పాడు:

> క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధలేఖనములను బాల్యమునుండి నీ వెరుగుదువు (2 తిమోతి 3:15).

ఖచ్చితంగా చెప్పాలంటే, ఇక్కడ పౌలు మనస్సులో ఉన్న మరియు "బాల్యము నుండి" తిమోతి ఎరిగిన "పరిశుద్ధ లేఖనములు" క్రొత్త నిబంధన కాదు గాని పాత నిబంధనను సూచిస్తున్నాయి. కాబట్టి, క్రొత్త నిబంధన ప్రేరేపితమైనది మరియు అధీకృతమైనది అని క్రీస్తు అనుచరులు సూచనప్రాయంగా తెలుపునప్పుడు పాత నిబంధనను గూర్చిన పౌలు మాటలను వారు ఎందుకు ప్రస్తావిస్తారు?

క్రొత్త నిబంధన ప్రేరణ మరియు అధికారము కలది అని అర్థం చేసుకొనుటకు సహాయపడే మూడు బైబిలానుసారమైన ధృవీకరణలను మనము పరిశీలన చేద్దాము. మొదటిగా, యేసు పండ్రెండుగురు శిష్యులను పిలచుటను పరిశీలన చేద్దాము. రెండవదిగా, అపొస్తలులు మరియు ప్రవక్తల యొక్క పునాది వేయు పాత్రను పరిశీలన చేద్దాము. మరియు మూడవదిగా, క్రొత్త నిబంధన పుస్తకాల యొక్క ప్రేరణ మరియు అధికారమును ధృవీకరించుదము. యేసు పండ్రెండుగురు శిష్యులను పిలచుట క్రొత్త నిబంధన ప్రేరణ మరియు అధికారమును ఎలా ధృవీకరిస్తుందో మొదట చూద్దాము.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## పండ్రెండుగురు శిష్యులు

ఇశ్రాయేలులో దేవుని ఉద్దేశమును నెరవేర్చడానికి యేసు దేవుని ప్రజల యొక్క నూతన శేషమును స్థాపించుట ఆరంభించిప్పుడు, పెండ్రెండుగురు శిష్యులను పిలచాడు. యేసును అనుసరించినవారందరిలో ఈ పండ్రెండుగురు శిష్యులను యేసు ప్రత్యేకించాడని సువార్తలు స్పష్టం చేస్తున్నాయి. మరియు ఈ ప్రత్యేకత వారిని, యూదాతో కాకుండా, అధికారికమైన అపొస్తలులుగా లోకములోకి పంపునట్లు చేసింది.

యోహాను 16:13లో యేసు తన శిష్యులతో పలికిన ఈ మాటలను మనం చదువుతాము:

> అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును (యోహాను 16:13).

యేసు శిష్యులు నేర్చుకోవలసినది ఇంకా చాలా ఉందని ఈ వాక్యభాగం సూచిస్తుంది. కాబట్టి, "సత్యస్వరూపియైన ఆత్మ" వచ్చి "సంభవింపబోవు సంగతులను" గూర్చి "[వారిని] సర్వసత్యములోనికి నడిపించును." యేసు తాను నియమించిన శిష్యులను పరిశుద్ధాత్మ ద్వారా మిగిలిన అనుచరులకు బోధించుటకు నియమించాడని ఇక్కడ మనం చూస్తాము. ఇది మరియు ఇదే విధమైన ఇతర వాక్యభాగాలు క్రొత్త నిబంధన యొక్క ప్రేరణలో మన నమ్మకమును ధృవీకరిస్తాయి.

ఇప్పుడు, క్రొత్త నిబంధన గ్రంథములో అధిక భాగమును వ్రాసిన అపొస్తలుడైన పౌలు, పండ్రెండుగురిలో ఒకడు కాదు. కాని పౌలు ఒక అధికారికమైన అపొస్తలుడు అని బైబిలు స్పష్టముగా తెలియజేస్తుంది, మరియు అపొస్తలుల కార్యములు 1:21-22లో పండ్రెండుగురు అపొస్తలులకు ఉండవలసిన అర్హతలను ఆయన కలిగియున్నాడు. దమస్కు మార్గమందు పౌలు క్రీస్తును ఎదుర్కొనిన సంఘటనను లూకా ముమ్మారు నివేదించుటకు ఇదొక కారణం: మొదటిగా అపొస్తలుల కార్యములు 9:1-19, తరువాత 22:6-11, మరియు అటు తరువాత 26:9-18. మరియు పౌలు అరేబియా దేశములో క్రీస్తుతో కూడా మూడు సంవత్సరములు గడిపాడని గలతీ 1:11-2:10 చెబుతుంది. యెరూషలేములోని అపొస్తలులు పౌలు యొక్క అపొస్తలత్వ అధికారమును ధృవీకరించారని కూడా ఈ వాక్యభాగం నివేదిస్తుంది. 1 కొరింథీయులకు 15:8-9లో పౌలు ఈ విధంగా చెబుతున్నాడు, ఐదు వందల కంటే ఎక్కువ మంది సహోదరులకు యేసు కనబడిన తరువాత:

> అందరికి కడపట అకాలమందు పుట్టినట్టున్న నాకును [యేసు] కనబడెను. ఏలయనగా నేను అపొస్తలులందరిలో తక్కువవాడను దేవుని సంఘమును హింసించినందున అపొస్తలుడనబడుటకు యోగ్యుడనుకాను (1 కొరింథీ. 15:8-9).

ఒక అపొస్తలునిగా, పౌలు తననుతాను "కడపట" "అకాలమందు పుట్టిన" వాడను అని పిలచుకున్నాడు. యేసు భూలోక పరిచర్యలో ఆయనతో కూడా ప్రత్యక్షంగాలేని ఒకేఒక అపొస్తలుడు ఈయన. కాని యేసు పునరుత్థానముకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్నాడు మరియు యెరూషలేములోని వాస్తవిక అపొస్తలుల ఆమోదం పొందుకున్నాడు.

యేసు పండ్రెండుగురు శిష్యులను పిలచుటకు సంబంధించిన ధృవీకరణను దృష్టిలో ఉంచుకొని, క్రీస్తు యొక్క మొదటి శతాబ్దపు అపొస్తలులు మరియు ప్రవక్తల ప్రేరణ మరియు ఆధారిత అధికారమును కూడా పరిశీలన చేద్దాము.

## అపొస్తలులు మరియు ప్రవక్తలు

దేవుని ప్రత్యేక ప్రత్యక్షతను ఆయన మాత్రమే గాక క్రీస్తు యొక్క అపొస్తలులు మరియు ప్రవక్తలు కూడా పొందుకున్నారు అనే సత్యమును ఎఫెసీయులకు 3:4-5లో పౌలు ఏ విధముగా సూచించాడో వినండి:

> క్రీస్తు .... మర్మమిప్పుడు ఆత్మమూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడియుంది (ఎఫెసీ. 3:4-5).

ఇక్కడ పౌలు "ఆత్మమూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడే" వరకు రహస్యముగా, లేదా "మర్మము"గా ఉంచబడిన ప్రత్యేకమైన క్రైస్తవ బోధనలను సూచిస్తున్నాడు. కాబట్టి, ఎఫెసీయులకు 2:20-21లో పౌలు మొదటి శతాబ్దపు అపొస్తలులు మరియు ప్రవక్తలను గూర్చి ఈ విధముగా ప్రస్తావించుటలో ఆశ్చర్యమేమి లేదు:

> క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద [సంఘము] కట్టబడియున్నది. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది (ఎఫెసీ. 2:20-21).

ఈ వాక్యభాగము చెబుతున్నట్లుగా, "క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా" దేవుడు సంఘమును "పరిశుద్ధ దేవాలయమగుటకు," కట్టుచున్నాడు. అయితే "అపొస్తలులు మరియు ప్రవక్తలు" సంఘ "పునాది"లో భాగముగా ఉన్నట్లుగా కూడా పౌలు గుర్తించాడని గమనించండి. దేవుడు అపొస్తలులు మరియు ప్రవక్తల యొక్క అధికారికమైన బోధనల మీద క్రీస్తు సంఘమును స్థాపించాడని ఇది సూచిస్తుంది. మరియు ఇంతకుముందు వచనాలలో మనం చూచినట్లుగా, అపొస్తలుల మరియు ప్రవక్తల బోధలు పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరణ పొందినవి గనుక అవి అధికారికమైనవి.

యేసు పండ్రెండుగురు శిష్యులను గూర్చి బైబిలు ఇచ్చు ధృవీకరణలు మరియు క్రీస్తు అపొస్తలులు, ప్రవక్తల యొక్క ఆధారిత అధికారముతో పాటుగా, అపొస్తలులు క్రొత్త నిబంధన పుస్తకాలను పాత నిబంధన లేఖనాలకు సమానంగా భావించారని కూడా మనం గమనించాలి. ఈ ఆలోచన క్రొత్త నిబంధన గ్రంథములో అనేకచోట్ల కనిపిస్తుంది, కాని కేవలం రెండు ఉదాహరణలను మాత్రమే మనం చూద్దాము.

## క్రొత్త నిబంధన పుస్తకాలు

ఆరంభించుటకు, 1 తిమోతి 5:18లో, పౌలు వ్రాసిన మాటలను చూద్దాము:

> "నూర్చెడి యెద్దు మూతికి చిక్కము వేయవద్దు" అని లేఖనము చెప్పుచున్నది. మరియు "పనివాడు తన జీతమునకు పాత్రుడు" (1 తిమోతి 5:18).

ఈ వచనము మొదట మనకు విచిత్రంగా అనిపించవచ్చు, కాని ఇది మన చర్చకు ప్రాముఖ్యము ఎందుకంటే "లేఖనము చెప్పుచున్నది" అను మాటలతో పౌలు ఆరంభించాడు. అటు తరువాత ఆయన రెండు వేర్వేరు వాక్యభాగాలను ఉల్లేఖించాడు. "నూర్చెడి యెద్దు మూతికి చిక్కము వేయవద్దు" అను మొదటి ఉల్లేఖనం, పాత నిబంధనలో ద్వితీయోపదేశకాండము 25:4ను సూచిస్తుంది. కాని "పనివాడు తన జీతమునకు పాత్రుడు" అను రెండవ ఉల్లేఖనం, క్రొత్త నిబంధనలో లూకా 10:7 నుండి తీసుకొనబడింది. పాత మరియు క్రొత్త నిబంధన అధికారముకు మధ్య ఈ పరస్పర సంబంధం, అపొస్తలుడైన పౌలు క్రీస్తు యొక్క అపొస్తలుల మరియు ప్రవక్తల రచనలను పాత నిబంధన లేఖనాలకు సమానంగా భావించాడని చూపిస్తుంది.

ఇటువంటిదే 2 పేతురు 3:15-16లో మనం చూస్తాము, అక్కడ అపొస్తలుడైన పేతురు ఇలా పేర్కొన్నాడు:

> పౌలు కూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు ... అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులును, అస్థిరులైనవారును, తక్కిన లేఖనములను అపార్థముచేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు (2 పేతురు 3:15-16).

ఈ వాక్యభాగములో, పౌలు "తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున వ్రాసియున్నాడు" అని పేతురు అంగీకరించాడు. మరొకమాటలో, పౌలు పత్రికలు స్వయంగా దేవుని అధికారమును కలిగియున్నాయి. కాని క్రైస్తవ విశ్వాసపు ప్రత్యర్థులు "తక్కిన లేఖనములను అపార్థముచేసినట్లు" పౌలు పత్రికలను అపార్థము చేశారని పేతురు ఎలా ఎత్తి చూపాడో కూడా గమనించండి. పేతురు పత్రికల యొక్క విస్తృత నేపథ్యంలో, "తక్కిన లేఖనములు" అనగా పాత నిబంధన గ్రంథము. కాబట్టి, ఇక్కడ పేతురు క్రొత్త నిబంధన రచనలను పాత నిబంధన ప్రేరణ మరియు అధికారము మాదిరిగానే చూశాడు.

క్రొత్త నిబంధన అనునది దేవుడు ఆయన సంఘముకు ఇచ్చిన ప్రేరణ మరియు అధికారికమైన వాక్యము అని బైబిలు ధృవీకరిస్తుంది. తన అపొస్తలులకు ఆత్మ బోధిస్తాడని యేసు తానే స్వయంగా వాగ్దానం చేశాడు. ఆయన అపొస్తలులను మరియు ప్రవక్తలను ఆయన సంఘము యొక్క ఆధారిత అధికారులుగా స్థాపించాడు. అంతేగాక, దేవుని ప్రజలు పాత నిబంధన గ్రంథమును ప్రేరేపించబడిన మరియు అధికారికమైన దేవుని వాక్యముగా అంగీకరించినట్లే, సంఘము కూడా క్రీస్తు యొక్క అపొస్తలుల మరియు ప్రవక్తల రచనలను ప్రేరణగా మరియు అధికారికమైనవిగా అంగీకరించడానికి పిలువబడింది.

క్రొత్త నిబంధన యొక్క ప్రేరణ మరియు అధికారము యెడల మన నమ్మకము బైబిలలోని అనేక ధృవీకరణల ద్వారా ఎలా ఆమోదించబడిందో ఇప్పటి వరకు మనము చూశాము గనుక, ఈ పదాలకు మన అర్థమేమిటో వివరించుటకు ఇప్పుడు కొన్ని స్పష్టతలను ఇద్దాము.

# స్పష్టతలు

క్రొత్త నిబంధన విషయంలో క్రైస్తవులు "ప్రేరణ" మరియు "అధికారము" అను పదాలను తరచూ అపార్థం చేసుకుంటారు. కాబట్టి, ఈ భావనలు నిజమని ధృవీకరించుట ఎంత ముఖ్యమో, వాటిని సరిగా అర్థం చేసుకున్నామని నిర్ధారించుకోవడం కూడా అంతే ముఖ్యం.

క్రొత్త నిబంధన యొక్క ఈ రెండు లక్షణాలను గూర్చి విడివిడిగా పరిశీలన చేద్దాము. మొదటిగా, క్రొత్త నిబంధన యొక్క ప్రేరణ అనగా ఏమిటో స్పష్టం చేద్దాము, అటు తరువాత క్రొత్త నిబంధన అధికారమును చూద్దాము. క్రొత్త నిబంధన ప్రేరణను మొదట పరిశీలన చేద్దాము రండి.

## ప్రేరణ

చరిత్రయందంతటా, క్రీస్తు అనుచరులుగా పిలువబడే ప్రజలు క్రొత్త నిబంధన దేవునిచే ప్రేరేపించబడినది లేదా "దైవావేశము కలిగినది" అంటే ఏమిటో అను విషయము పట్ల విభిన్న అభిప్రాయాలు కలిగియున్నారు. ఈ దృక్కోణాలు ఒక సమవాయంలో లేదా వర్ణపటంలో ఉన్నట్లుగా చూచుట ఉపయోగకరముగా ఉంటుంది.

ఒక ప్రక్క, కొందరు వేదాంత పండితులు ప్రేరణ యెడల కాల్పనిక దృక్పథాన్ని కలిగియున్నారు. లౌకిక కవులు లేదా సంగీతకారులు రచనలు చేయడానికి కదలింపబడినట్లే పరిశుద్ధాత్ముడు కూడా బైబిలు రచయితలను ప్రేరేపించాడు అని వారు నమ్ముతారు. తత్ఫలితంగా, క్రొత్త నిబంధనలో కేవలం దాని రచయితల యొక్క వ్యక్తిగత అనుభవాలు మరియు ఉద్దేశాలు ఉన్నాయని వారంటారు. ఈ రచయితలు జ్ఞానవంతులనియు, మరియు మనకు సహాయపడే సమాచారము వీరికి అందుబాటులో ఉందని వారంటారు. కాని క్రొత్త నిబంధన అనేది మనం నమ్మాలని, అనుభూతి చెందాలని మరియు అనుసరించాలని దేవుడు ఆశించే సంపూర్ణమైన నమ్మదగిన నివేదిక అని వారు ఒప్పుకోరు.

వర్ణపటం యొక్క మరో ప్రక్క, యాంత్రిక ప్రేరణ అని పిలువబడే దానిని ఇతర వేదాంత పండితులు నమ్ముతారు. ఈ దృక్కోణం ప్రకారం, బైబిలు రచయితలు లేఖనాలు వ్రాయుచుండగా నిష్క్రియాత్మకంగా ఉన్నారు. పరిశుద్ధాత్ముడు బైబిలును ఆదేశిస్తుండగా, మానవ రచయితలు నిష్క్రియాత్మకంగా ఆయన చెప్పినది వ్రాశారు. ఈ అభిప్రాయం క్రొత్త నిబంధన యొక్క సత్యమును మరియు అధికారమును ధృవీకరిస్తుంది గాని, వ్రాసే ప్రక్రియలో మానవ రచయితల యొక్క ముఖ్యమైన పాత్రను తిరస్కరిస్తుంది.

చివరిగా, ఇవాంజెలికల్ క్రైస్తవులు అనేకులు కర్బన సంబంధ ప్రేరణగా పిలువబడే దానిని నమ్ముతారు. లేఖనములలో దేవుని ఆత్మ కార్యమును మరియు మానవ రచయితల పనిని వేరు చేయడం అసాధ్యం అని ఈ వ్యక్తీకరణం సూచిస్తుంది. ఈ అభిప్రాయం ప్రకారం, పరిశుద్ధాత్ముడు మానవ రచయితలను వ్రాయడానికి ప్రేరేపించాడు, మరియు వారి మాటలను పర్యవేక్షించి వారిని నడిపించాడు. ఫలితంగా, లేఖనాలలోని మాటలు దేవుని మాటలుగా ఉన్నాయి. అదే సమయంలో, పరిశుద్ధాత్ముడు మానవ రచయితల యొక్క రచనలను మారనిర్దేశం చేస్తుండగా, వారి యొక్క వ్యక్తిత్వాలను, అనుభవాలను, దృక్పథాలను మరియు ఉద్దేశాలను ఉపయోగించాడు. కాబట్టి, లేఖనాలలోని మాటలు మానవ రచయితల మాటలుగా కూడా ఉన్నాయి. ఈ మూడవ అభిప్రాయం ప్రేరణ యొక్క స్వభావమును గూర్చి లేఖనాలు ఇచ్చు సాక్ష్యాన్ని ఉత్తమంగా ప్రతిబింబిస్తుంది.

> ఇప్పుడు, "కర్బన సంబంధ ప్రేరణ" అనగా మన అర్థమేమిటంటే లేఖనము పరలోకము నుండి నేరుగా మన ఒడిలోకి పడిపోలేదు లేదా రచయితలు ఒక రకమైన కీలుబొమ్మలు కాదు ... కాని పరిశుద్ధాత్ముడు వారిని నడిపిస్తుండగా వారు వ్రాశారు. మరియు దాని అర్థమేమిటంటే, ఇది దేవుని సందేశమైనప్పటికీ, వాస్తవ పరిస్థితులలో మరియు వాస్తవిక సందర్భాలలో వ్యక్తుల మాధ్యమం ద్వారా ఇవ్వబడింది. ఇప్పుడు, దీనిని గూర్చి ప్రజలు కొంత భయపడతారు. బహుశా వారికి దేవునికి మరియు మానవునికి మధ్య ప్రత్యక్ష సంబంధం అవసరం. కాని వాస్తవం ఏమిటంటే, ఇది తెలుసుకోవడం మనకు సహాయకరంగా ఉంటుంది ఎందుకంటే నేను లేఖనము చదివినప్పుడు, అది దేవుని సందేశం అని నాకు తెలుస్తుంది. మరియు దానికి ద్వంద్వ స్వభావం ఉంది. అది దేవుని సందేశమే కాని నా వలెనే పరిస్థితులను అనుభవిస్తూ వ్యక్తిగతముగా వాక్యము వద్దకు వచ్చిన మానవుడే నన్ను అర్థం చేసుకుంటాడు. కాబట్టి, వాస్తవానికి, మన వద్ద ఉన్నది ఏమిటంటే మానవ అనుభవాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకొనే ప్రేరేపించబడిన వాక్యం. అది ఆదేశిస్తే వ్రాసినది కాదు. అది మానవులు అనుభవించే బాధలతో ఎటువంటి సంబంధం లేని ఏదో ఒక సందేశం కాదు. కాబట్టి, "కర్బన సంబంధ ప్రేరణ" అనగా, అది వాస్తవ వ్యక్తిత్వాల ద్వారా, వాస్తవ పరిస్థితులలో కలిగినది అని దీని అర్థం. మరియు వారు వ్రాసినప్పుడు, దేవుని సందేశం వ్రాశారు కాని జీవించిన జీవితము యొక్క జ్ఞానము, అనుభవము మరియు అభిరుచులను దృష్టిలో పెట్టుకొని వ్రాశారు.
>
> — రెవ. రిక్ రోడ్జీవర్

ఉదాహరణకు, అపొస్తలుడైన పేతురు 2 పేతురు 3:15-16లో ఏమి వ్రాశాడో మరోసారి వినండి:

> పౌలు కూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు ... అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులును, అస్థిరులైనవారును, తక్కిన లేఖనములను అపార్థముచేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు (2 పేతురు 3:15-16).

మనము ముందుగా ప్రస్తావించినట్లే, దేవుని ఆత్మ పౌలు పత్రికలను ప్రేరేపించింది అని పేతురు గుర్తించాడు. కాని ఈ ప్రేరణ కర్బన సంబంధమైనదని కూడా పేతురు సూచించాడని గమనించండి. "కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి" అని పేతురు వ్రాసినప్పుడు, ఆయన పౌలు నేపథ్యము, వ్యక్తిత్వము మరియు వ్రాసిన శైలిని గుర్తించాడు. ఈ వాక్యము పౌలు యొక్క ఉన్నత రబ్బీల విద్యను ప్రతిబింబిస్తుంది. మరియు పౌలు వేదాంత పాండిత్యము గలిలయకు చెందిన మత్స్యకారుడును విద్యలేని పామరుడైన పేతురును సవాలు చేసింది.

మనము క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును అధ్యయనము చేయునప్పుడు మనం పాటించవలసిన మాదిరిని పేతురు యొక్క దృక్పథాలు తెలియజేస్తాయి. బైబిలానుసారమైన వేదాంత దృక్పథాలు దైవావేశము కలిగినవని ఎలప్పుడు మనం జ్ఞాపకం చేసుకోవాలి. అవి స్వయంగా దేవుని నుండి వచ్చినవి గనుక వాస్తవమైనవి మరియు నమ్మదగినవి. అయినను, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును అధ్యయనం చేయునప్పుడు మానవ రచయితలను గూర్చి మరియు వారి ఉద్దేశాలను గూర్చి తెలుసుకోడానికి తగిన కృషి చేయడం చాలా అవసరం.

వాస్తవానికి, కర్బన సంబంధ ప్రేరణ యొక్క ముఖ్యమైన భావాలలో ఒకటి ఏమిటంటే క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము యొక్క అధ్యయనానికి ఇది ఇచ్చు అవగాహన. మనము స్పష్టమైన కాల్పనిక లేదా యాంత్రిక ప్రేరణ మీద ఆధారపడితే, వాక్యము యొక్క అధికారమును లేదా రచయిత యొక్క అభిప్రాయమును విస్మరిస్తాము. కాని కర్బన సంబంధ ప్రేరణ క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును కనీసం మూడు స్థాయిలలో అన్వేషించడానికి మనలను బలవంతం చేస్తుంది.

ప్రధానమైన మరియు అత్యంత స్పష్టమైన స్థాయి ఏమనగా స్వయంగా వాక్యమే. ఈ స్పష్టమైన వాదనలు క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును గూర్చి మనకు అనేక విషయాలు నేర్పిస్తాయి.

వాక్యము వెనుక ఉన్న, క్రొత్త నిబంధన రచయితల యొక్క అనేక అవ్యక్తమైన, లేదా లిఖితముకాని, వేదాంతపరమైన ఆలోచనలను అన్వేషించడానికి మనం సిద్ధంగా ఉండాలి. రచయిత యొక్క నేపథ్యములను మరియు వేదాంత నమ్మకములను మనము అధ్యయనము చేయాలి. మరియు వారి యొక్క నేపథ్యాలు మరియు నమ్మకాలు వారి వ్రాతలను ఏ విధముగా ప్రభావితం చేశాయో తెలుసుకోడానికి మనవంతు కృషి చేయాలి.

మూడవ స్థాయిలో, వాక్యము వెలుపల, రచయితల యొక్క అవ్యక్త ఉద్దేశాలను కూడా మనం ప్రతిబింబించాలి. మరొక మాటలో, బైబిలు రచయితలు వారి శ్రోతల కొరకు ఏమి ఉద్దేశించారు? కొన్నిసార్లు, క్రొత్త నిబంధన రచయితలు తమ శ్రోతలపై చూపదలచిన ప్రభావముల పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగియున్నారు. కాని చాలాసార్లు, వారి లేఖనాలలోని భావాలను శ్రోతలే స్వయంగా గమనించాలని వారు భావించారు.

ఇప్పుడు, మీరు ఊహించినట్లుగా, క్రొత్త నిబంధనను అన్వేషించేడప్పుడు స్పష్టమైన వాదనలను, వేదాంత భావాలను మరియు అవ్యక్త ఉద్దేశాలను ఎల్లప్పుడు దృష్టిలో ఉంచుకోడం అంత సులభం కాదు. దీనిని చాలా జాగ్రత్తగా అధ్యయనం చేయాల్సిన అవసరత ఉంది. కాని కర్బన సంబంధ ప్రేరణ యొక్క స్వభావం క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును మూడు స్థాయిలలో అన్వేషించాల్సిన అవసరతను మనకు కలిగిస్తుంది.

క్రొత్త నిబంధన యొక్క కర్బన సంబంధ ప్రేరణను గూర్చి కొన్ని స్పష్టతలను చూశాము. ఇప్పుడు క్రొత్త నిబంధన లేఖనాల అధికారము అంటే ఏమిటి మరియు నేడు ఆ అధికారముకు మనం ఏ విధముగా స్పందించాలి అను విషయమును విశదీకరిద్దాము.

### అధికారము

మన జీవితాల మీద క్రొత్త నిబంధనకు అధికారం కలదని ఇవాంజిలికల్ క్రైస్తవులందరు సరిగ్గానే నమ్ముతారు. కాని ఈ అధికారం యొక్క స్వభావమును అర్థం చేసుకోడానికి మనం జాగ్రత్త వహించాలి. విచారకరంగా, అనేకమంది సద్భావం గల క్రైస్తవులు క్రొత్త నిబంధన వారికి నేరుగా వ్రాయబడలేదని జ్ఞాపకముంచుకోవడంలో విఫలమౌతారు. మరో మాటలో చెప్పాలంటే, క్రొత్త నిబంధన మన కొరకు



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

వ్రాయబడింది కాని నేరుగా మనకు వ్రాయబడలేదు. క్రొత్త నిబంధన వేల సంవత్సరాల క్రితం వ్రాయబడి ఆ కాలములో ఉన్న ప్రజలకు ఇవ్వబడిందని మనందరికీ తెలుసు. కాని ఈ వాస్తవము క్రొత్త నిబంధన అధికారమును మనము అంగీకరించే విధానముపై చాలా తక్కువ ప్రభావం చూపుతుంది. ఇవన్నీ క్రొత్త నిబంధన యొక్క అధికారమును గూర్చి చాలా ముఖ్యమైన విషయమును చెబుతాయి. క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము నేటి క్రీస్తు అనుచరుల జీవితాల మీద సంపూర్ణ అధికారం కలిగియుంది గాని పరోక్షంగా కలిగియుంది. మరియు ఈ వాస్తవం యొక్క అర్థమేమిటంటే, క్రొత్త నిబంధన వాక్యభాగాలు వాటి శ్రోతల కొరకు ఉద్దేశించిన వాటిని గూర్చి సాధ్యమైనంతవరకు తెలుసుకోవడానికి మనము ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి.

క్రీస్తు అనుచరులు మొదటిగా క్రొత్త నిబంధనను అధ్యయనం చేయడం ఆరంభించినప్పుడు సాధారణంగా దాని యొక్క ప్రాథమిక బోధనలకు ఆకర్షితులౌతారు. “యేసు ప్రభువు,” “మారుమనస్సు” మరియు “మారుమనస్సు మరియు సువార్తను నమ్ముట,” “ఒకరినొకరు ప్రేమించుట,” మరియు ఇతర ముఖ్యమైన బోధనల వంటి వాటిని వారు చదువుతారు. క్రొత్త నిబంధన రచయితల చారిత్రిక పరిస్థితులు, వ్యక్తిత్వాలు మరియు ఉద్దేశాలను గూర్చి వారు పెద్దగా ఆలోచించాల్సిన అవసరత లేదు. ఆచరణాత్మక ఉద్దేశాలన్నిటి కొరకు, వారు ఈ ప్రాథమిక బోధనలను కాలాతీత సత్యాలుగా భావిస్తారు. మరియు క్రొత్త నిబంధన అధికారముకు లోబడుట ద్వారా వచ్చే పర్యవసానములను వారు అరుదుగా చర్చిస్తారు. కాని క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును గూర్చి మనము మరింత నేర్చుకోనేప్పుడు, నేడు వాటి యొక్క అధికారమును సరిగా గుర్తించాలంటే క్రొత్త నిబంధన రచనల యొక్క వాస్తవిక సందర్భములను జాగ్రత్తగా పరిశీలన చేయవలసిన అవసరత ఎంతైనా ఉందని మనకు స్పష్టమౌతుంది. రచయిత యొక్క నేపథ్యమును, పరిస్థితులను మరియు ఉద్దేశాలను మనము పరిశీలన చేయాలి. ఈ విధంగా చేసినప్పుడే మన జీవితాల మీద క్రొత్త నిబంధన అధికారముకు మనము ఒప్పుకుంటాము.

> మన మనస్సుకు వచ్చే ఒక ప్రశ్న ఏమిటంటే, ఇతరుల కొరకు వ్రాయబడిన క్రొత్త నిబంధన మన మీద అధికారము చేస్తుందని మనం ఎలా పరిగణించగలము? ఇప్పుడు, మొదటిగా, ఇది అధికారికమైనది అనగా దీనికి ఒప్పింపజేసే హక్కు లేదా శక్తి ఉంది. మరియు ప్రామాణికమైన రచనలను అందుకున్న వాస్తవిక శ్రోతలకు మరియు మనకు మధ్య రెండు లింకులు ఉన్నాయి. మొదటిగా, రచయిత, అనగా ఈ వాక్యము యొక్క దైవిక రచయిత, నిన్న, నేడు నిరంతరం ఏకరీతిగా ఉన్నాడు. మనము కూడా ఆయనతోనే వ్యవహరించాల్సిన వ్యక్తి ఆయన. రెండవదిగా, యేసుక్రీస్తు అనుచరులముగా, మనము దేవుని నిబంధనా ప్రజలకు చెందినవారము, మరియు శతాబ్దాల క్రితం మన సభ్యులలో కొంతమందికి చెప్పబడిన విషయాలు మనకు కూడా వర్తిస్తాయి ఎందుకంటే మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవుని హత్తుకొనుటలో మనము వారితో కూడా పాలివారమై ఉన్నాము.
>
> — డా. గ్లెన్ జి. స్కార్గి

మన మనస్సులో ఉన్న దానిని స్పష్టం చేయడానికి బహుశా ఒక సారుప్యత మనకు సహాయపడుతుంది. ఒకరు కంటే ఎక్కువమంది పిల్లలను కలిగియున్న తల్లిదండ్రులు తమ పిల్లల మీద సంపూర్ణ అధికారమును ఉపయోగిస్తారు, కాని పరోక్షంగా ఉపయోగిస్తారు. ఒక తల్లి లేదా తండ్రి దురుసుగా ప్రవర్తించిన తన కొడుకును లేదా కుమార్తెను చూచి, "వెళ్లి కూర్చొని నీవు చేసిన దానిని గూర్చి ఆలోచన చెయ్" అని చెప్పారని ఊహించండి. అవును, అతని చెల్లెలు ఇంకా ఆడాలని అనుకుంది. ఎందుకంటే, తల్లిదండ్రులు ఆమెను ఆపలేదు. కాని అటుతరువాత కొంతసమయానికి ఆ సహోదరి తల్లిదండ్రులను ధిక్కరించినట్లైతే, వారు ఆమెను చూచి, "ఇంతకు ముందే ఏమి జరిగిందో నీవు చూడలేదా?" అని అంటారు. ఇటువంటి పరిస్థితులలో, ఒక బిడ్డకు చెప్పిన విషయాన్ని బట్టి మిగిలిన పిల్లలందరూ నేర్చుకోవాలని తల్లిదండ్రులు ఆశిస్తారు. ఈ పరోక్ష అధికారము, పిల్లలందరూ ఆరంభములో శిక్షణ పొందకపోయిననూ వారెలా ప్రవర్తించాలో నేర్పుతుంది.

కర్బన సంబంధ ప్రేరణ ఆధునిక క్రీస్తు అనుచరుల మీద క్రొత్త నిబంధన యొక్క సంపూర్ణమైన పరోక్ష అధికారానికి దారితీస్తుందని మనం చెప్పినప్పుడు దీని అర్థం ఇదే. క్రొత్త నిబంధన వాక్యభాగాలు వాస్తవిక శ్రోతలతో నేరుగా సంపూర్ణ అధికారంతో మాట్లాడాయి. మరియు నేడు కూడా అవి సంపూర్ణ అధికారంతోనే మాట్లాడుచున్నవని మనం జ్ఞాపకం చేసుకోవాలి. క్రీస్తు యొక్క నమ్మకమైన అనుచరులకు, క్రొత్త నిబంధన బోధనకు మనం లోబడుతున్నామా లేదా అనే ప్రశ్న ఎప్పుడూ ఉండదు. మనము దాని అధికారముకు ఏ విధముగా లోబడాలి అనేదే ప్రశ్నగా ఉంది. కాబట్టి, ఈ అధికారముకు మనమెలా స్పందించాలో నిర్ణయించుకోవాలంటే, ఆ వాక్యభాగంలో వ్రాయబడిన వాస్తవిక ఉద్దేశాలను మరియు పరిస్థితులను చూచుటకు మనం సిద్ధంగా ఉండాలి.

> దేవుని వాక్యమును గూర్చి తరచూ విద్యార్థులు అడుగుచున్న ప్రశ్న ఏమిటంటే, 2000 సంవత్సరాల క్రితం ప్రజలకు ఇవ్వబడిన సందేశం మనకెలా వర్తిస్తుంది? దేవుని వాక్యం మన నిమిత్తము లేదా మన కొరకు ఎలా అవుతుంది? దీనికి అక్కడే సమాధానం ఉందని నేను భావిస్తున్నాను, ఈ వాక్యభాగాలు మన నిమిత్తం దేవుని మాట కాకపోయినా, తుదకు మనకొరకు దేవుని మాటగా ఉన్నాయి. బైబిలులోని ప్రతి పుస్తకము, ప్రతి కళాప్రక్రియ, ప్రతి పరిస్థితికి సాధారణముగా ఉన్న విషయం ఏమిటంటే, బైబిలులోని ప్రతి పుస్తకము , దేవుడు ఎవరోయను దేవుని స్వభావమును ప్రత్యక్షపరుస్తుంది. ఆయనకు సంబంధించి మనము ఏమైయున్నామో ప్రత్యక్షపరుస్తుంది. మరియు ప్రపంచము పట్ల దేవుని ప్రణాళిక ఏమిటో మరియు మనము ఆయనకు ఎలా స్పందించాలో ఇతరులకు ఎలా స్పందించాలో ఇది ప్రత్యక్షపరుస్తుంది. కాబట్టి, తుదకు, లేఖనములో మనము దేవుని హృదయమును గూర్చి నేర్చుకుంటాము. దేవుని స్వభావమును మరియు ఉద్దేశమును నేర్చుకుంటాము. ఇవి విభిన్న ప్రజలకు, విభిన్న సందర్భాలలో వ్రాయబడినప్పటికీ, ప్రత్యక్షంగా వారికి ఇవ్వబడిన ఆజ్ఞలు ప్రత్యక్షంగా మనకు అనువర్తించబడకపోయిననూ, మనం దేవుని స్వభావమును గూర్చి, దేవుని ఉద్దేశాలను గూర్చి, మనము ఎవరము మరియు దేవునితో ఎలా జీవించాలి అను విషయాలను నేర్చుకోవచ్చు. కాబట్టి, తుదకు, బైబిలు మనకు దేవుని

హృదయమును, దేవుని ఉద్దేశమును బోధిస్తుంది, మరియు ఆయనతో మరియు ఇతరులతో ఎలా జీవించాలో మనకు మార్గనిర్దేశం ఇస్తుంది.

— డా. మార్క్ ఎల్. స్ట్రాస్

ఉదాహరణకు, మత్తయి 19:21లో, ధనవంతుడైన యౌవనుడికి యేసు ఈ ప్రత్యేకమైన ఉపదేశం ఇచ్చాడు:

నీవు పరిపూర్ణుడవగుటకు కోరినయెడల, పోయి నీ ఆస్తిని అమ్మి బీదలకిమ్ము, అప్పుడు పరలోకమందు నీకు ధనము కలుగును; నీవు వచ్చి నన్ను వెంబడించుము (మత్తయి 19:21).

ఈ వాక్యభాగమును మన జీవితాలలో ఎలా అనువర్తించుకోవాలి? మనందరం, ప్రతి పరిస్థితిలోనూ, "ఆస్తిని అమ్మి బీదలకివ్వాలా?" ఈ ప్రశ్నకు బాధ్యతాయుతంగా సమాధానం చెప్పగల ఏకైక మార్గమేమిటంటే, ఈ ధనికుడైన యౌవనుడు ఎవరు మరియు యేసు ఈయనను గూర్చి ఈ విధంగా ఎందుకు మాట్లాడాడు? అను విషయమును గ్రహించడం.

ఈ మనుష్యుని పేరు మరియు యేసుతో ఆయన చేసిన సంభాషణ ఈయన యూదుల నేపథ్యంగలవాడని మరియు సమాజంలో ఆర్థిక బలము కలిగినవాడని సూచిస్తుంది. యూదుల సాంప్రదాయములను నిష్ఠగా పాటించేవాడని కూడా కనిపిస్తుంది. అధ్యాయము ఆరంభములో ఆయన యేసును ఇలా అడిగాడు, "బోధకుడా, నిత్యజీవము పొందుటకు నేను ఏ మంచి కార్యము చేయవలెను?" "ఆజ్ఞలు గైకొనుమని" యేసు చెప్పాడు. ఇవన్నియు అనుసరించుచున్నాను అని గర్వంగా చెప్పాడు ఆ యౌవనుడు. కాబట్టి, మానవుని యొక్క ముఖ్య ఆందోళనను గూర్చి యేసు మాట్లాడాడు, ప్రధానంగా ధనము మరియు ఖ్యాతి.

సంపద కలిగియుండడం కీడుకు మూలం కాదని లేఖనము పదే పదే మాట్లాడుతుంది. క్రీస్తు యెడల నిజమైన శిష్యరికము నుండి ఇది మనలను నిరోధించదు. ఏదేమైనా, యేసు యొక్క అనుచరులముగా, దేవుని సేవించడానికి మన సొంత కోరికలను సైతం విడిచిపెట్టడానికి మన హృదయాలు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి.

దీనిని గూర్చిన మరొక ఉదాహరణ అపొస్తలుల కార్యములు 5:1-11లో కనిపిస్తుంది, అక్కడ అననీయ మరియు సప్పీరా తమ ధనమంతటినీ సంఘముకు ఇచ్చినట్లు నటించి, కొంత తమకొరకు దాచుకున్నారు. వారు అడిగినదంతయు ఇవ్వలేదు అనేది పాపం కాదు – అలా ఇవ్వమని కూడా వారిని అడుగలేదు – కాని ప్రజాదరణ పొందడం కొరకు తమ దాతృత్వమును గూర్చి వారు అబద్ధము చెప్పారు.

ఆస్తిని అమ్మి బీదలకిమ్మని ధనికుడైన యౌవనునికి యేసు ఇచ్చిన స్పందన ప్రత్యేకంగా ధనమును గూర్చినది కాదుగాని త్యాగం చేయవలసిన దానిని గూర్చి మానవుడు కలిగియుండు ఆలోచనను గూర్చినది. ఈ మనుష్యుడు విడిచిపెట్టడానికి ఇష్టపడని కేంద్రమైన ఒకే విషయం గూర్చి యేసు మాట్లాడుతూ చర్చను కుదించాడు.

లేఖనము యొక్క అధికారముకు మనము లోబడాలంటే, వాక్యభాగము యొక్క వాస్తవిక సందర్భమును మరియు ఉద్దేశమును పరిగణలోకి తీసుకోవాలని ఈ ఉదాహరణ మనకు తెలియజేస్తుంది.

అలా చేసినప్పుడే యేసు ఆజ్ఞాపించిన వాటిని ఏ విధముగా పాటించాలో మనం ఒక అంచనా వేయగలుగుతాము.

> పాత నిబంధన మాదిరిగానే క్రొత్త నిబంధన, ఒక తత్వశాస్త్రము కాదు; బహుశా ఇది సంస్కృతులలో సులభంగా ప్రబలమవ్వగల పద్ధతిలో రూపొందించబడిన తాత్విక సూత్రీకరణను కలిగియుండదు. క్రొత్త నిబంధన ప్రత్యేకమైనది; అది చారిత్రికమైనది. దానికి కారణం చాలా స్పష్టంగా ఉంది. దేవుడు తననుతాను పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలో ప్రత్యక్షపరచుకున్నాడు, మరియు దేవుడు ప్రత్యక్షపరచుకున్నప్పుడు, ఆయన తననుతాను ప్రత్యేక ప్రజలకు ప్రత్యక్షపరచుకున్నాడు. ఆయన తననుతాను సామాన్యతతో ప్రత్యక్షపరచుకోలేదు, ఎందుకంటే చివరికి అవి సామాన్యమైనందున ఎవరికీ సంబంధం లేకుండా ఉంటాయి. కాబట్టి, దేవుడు తననుతాను అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, మోషే, దావీదు, యెషయా, యిర్మీయ మరియు అటుతరువాత యేసు ద్వారా, శిష్యులకు, పేతురుకు మరియు పౌలుకు ప్రత్యక్షపరచుకున్నాడు. గనుకనే పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేకమైన ప్రజలు ఉన్నారు. మరియు ఇది అవసరమునకు అనుగుణంగా ఉంటుంది. దేవుడు సృష్టికర్త మరియు సృష్టి కాలములో మరియు ప్రదేశములో ఉనికిలో ఉంది, కాబట్టి దేవుడు తననుతాను ప్రత్యక్షపరచుకున్నప్పుడు, ఆయన తననుతాను కాలము మరియు సమయములో ప్రత్యక్షపరచుకొనవలసిన అవసరత ఉండినది.
>
> — డా. ఎక్హార్డ్ జె. ష్నాబెల్

“క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును ఎందుకు అధ్యయనము చేయాలి?” అను మన పాఠంలో ఇప్పటివరకు క్రొత్త నిబంధన గ్రంథము యొక్క పురాతన చారిత్రిక నేపథ్యమును గూర్చి సాధ్యమైనంతవరకు నేర్చుకోవలసిన అవసరత ఉందని క్రొత్త నిబంధన యొక్క ప్రేరణ మరియు అధికారం ఆశించుటను మనం చూశాము. ఇప్పుడు మనము నేటి కాలముకు మరియు క్రొత్త నిబంధన కాలముకు మధ్యనున్న కొనసాగింపులను విచ్చేధములను చూచుటకు సిద్ధంగా ఉన్నాము.

## కొనసాగింపులు & విచ్చేధములు

500 సంవత్సరాల క్రితం వ్రాయబడిన ఒక పుస్తకమును మీరు తీసుకున్నారు అని ఊహించండి. దానిలో ఉపయోగించిన భాష నేడు మీరు మాట్లాడే భాషకు కొంత భిన్నంగా ఉంది. భావనలు కొంచెం వింతగా వివరించబడ్డాయి. పుస్తకములో చెప్పబడిన ఆచారాలు మరియు సాంప్రదాయాలు పాత పద్ధతిలో ఉన్నట్లుగా కనిపిస్తాయి. కాని అదే సమయంలో, మీరు దానిని చదువుచుండగా, నేడు ఆ పుస్తకము మీ జీవితానికి ఎలా అనుసంధానంగా ఉందో మీరు చూస్తారు. చాలాకాలం క్రితం వ్రాయబడిన పుస్తకం కూడా

మీరు నివాసము చేస్తున్న ప్రపంచముకు సంపూర్ణముగా భిన్నమైనదై ఉండదు. మీరు దానిలో కొంత కూడా అర్థం చేసుకోలేనంత విదేశీ పుస్తకం కాదు అది. కొంత కృషి చేయాల్సి ఉంటుందేమో, కాని తుదకు ఈ ప్రాచీన పుస్తకం ఏమి చెబుతుందో మీరు అర్థం చేసుకోగలరు.

క్రొత్త నిబంధనను గూర్చి చర్చించేడప్పుడు మనం ఎదుర్కొనేది కూడా ఇదే. ఇది సుమారు 2,000 సంవత్సరాల క్రితం వ్రాయబడింది. మరియు ఇందుమూలముగా, దీని భాష, భావనలు, ఆచారాలు మరియు సాంప్రదాయాలు మన ఆధునిక ప్రపంచములో మనము అనుభవించే దానికంటే భిన్నంగా ఉంటాయి. కాని అదే సమయంలో, ఈ విషయాలను అధ్యయనం చేయడానికి మనం సమయం కేటాయించినప్పుడు, క్రొత్త నిబంధన అనేక విధాలుగా మన ప్రపంచానికి అనుసంధానంగా ఉందని మనం చూడగలము.

> బైబిలు 2,000 సంవత్సరాల క్రితం వ్రాయబడినది అను సత్యము సందర్భోచితమైనది మరియు ముఖ్యమైనది ఎందుకంటే ఇది ఒక నిర్దిష్ట సమయములో ఒక సంస్కృతిలో వ్రాయబడింది. కానీ ఇది దేవుని వాక్యము అనే సత్యము నేడు మనకు సంబంధించినది, ఎందుకంటే దేవుడు ఆయన కృప మరియు దయ ద్వారా మనతో మాట్లాడుటకు నిర్ణయించుకున్నాడు. మరియు దేవుని వాక్యము వాడిగల రెండంచుల-ఖడ్గము అని హెబ్రీ గ్రంథకర్త చెబుతున్నాడు. మరియు వాస్తవానికి, ఈ పదం ఒక చిన్న శస్త్ర చికిత్స కత్తిలా ఉంటుంది. కాబట్టి, దేవుని వాక్యము మనలను చీల్చి మనకు పైన అధికారముగా నిలబడుతుంది, ఆదేశాలిస్తుంది, మనము దేనికి లోబడాలో ఆజ్ఞాపిస్తుంది, మనం దానిని ప్రేమించాలని చెబుతుంది, కేవలం లోబడుట మాత్రమే కాదుగాని ప్రేమించాలి మరియు జ్ఞాపకముంచుకోవాలని చెబుతుంది. కాబట్టి ఇది దేవుని వాక్యము గనుక ఇప్పుడు ఇది మనకు ప్రాముఖ్యమైయున్నది.
>
> — డా. జేసన్ ఓక్స్

మనకు మరియు క్రొత్త నిబంధనకు మధ్య కొనసాగింపులను మరియు విచ్ఛేధములను జాగ్రత్తగా అధ్యయనము చేయుట మనకు ఎలా సహాయపడుతుందో చూచుటకు, మూడు ప్రధాన విషయాలను పరిశీలన చేద్దాము: శకము యొక్క పరిగణలు, సాంస్కృతిక పరిశీలనలు మరియు వ్యక్తిగత పరిగణలు. ఈ మూడు అంశాలు పరస్పరాధారితమైనవి, కాని వాటిని ఒకొక్కటిగా చర్చించుట మరింత సహాయకరంగా ఉంటుంది. మొదటిగా కొన్ని ముఖ్యమైన శకము యొక్క పరిగణలను చూద్దాము.

## శకము

బైబిలు చరిత్ర యొక్క శకమును గూర్చి మనము మాట్లాడునప్పుడు, దైవిక ప్రత్యక్షత ద్వారా స్థాపించబడిన కాలము మన దృష్టిలో ఉండాలి, ఇది ఇతర కాలములకు భిన్నంగా ఉంటుంది. వాస్తవానికి, చరిత్రను విభజించడానికి అనేక మార్గాలు ఉన్నాయి, మరియు ఏ కాలము కూడా దాని ముందు వచ్చేదానికి తరువాత వచ్చేదానికి సంపూర్ణముగా భిన్నమైనదిగా ఉండదు. ఏదేమైనా, బైబిలు చరిత్రను



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

తరచుగా క్రొత్త నిబంధన యుగము మరియు పాత నిబంధన యుగముగా మనము విభజిస్తాము. క్రొత్త నిబంధన కాలమును నూతన నిబంధన కాలముగా గుర్తిస్తాము. ఈ శకము క్రీస్తు మొదటి రాకతో ప్రారంభమైంది మరియు ఆయన తిరిగి వచ్చువరకు కొనసాగుతుంది. నూతన నిబంధన యుగమును మెస్సీయత్వ యుగము అని ప్రత్యేకంగా పిలవవచ్చు. ఇది దావీదు యొక్క గొప్ప కుమారుడైన యేసు దేవుని పక్షమున పరిపాలించే సమయం.

శకమును పరిగణలోకి తీసుకొనుట క్రొత్త నిబంధన వేదాంత అధ్యయనముకు ఎందుకు అవసరమో అర్థం చేసుకోవడానికి, నూతన నిబంధన యుగమును ఏకీకృతం చేసే శకము యొక్క కొనసాగింపులను పరిశీలన చేద్దాము. అటు తరువాత, విచ్ఛేధములను పరిశీలన చేద్దాము. మొదటిగా కొనసాగింపులను చూద్దాము.

## కొనసాగింపులు

మన కాలముకు మరియు క్రొత్త నిబంధన కాలముకు మధ్య అనేక శకము కొనసాగింపులు ఉన్నాయి. ఈ సంబంధాలను చూచుటకు ఉత్తమమైన మార్గము ఏమిటంటే మొదటి శతాబ్దములో క్రీస్తు అనుచరులు సేవించిన దేవునినే నేటి క్రైస్తవులు కూడా సేవిస్తున్నారు అని గ్రహించుట. సాంప్రదాయ క్రమబద్ధ వేదాంత పండితులు చాలాసార్లు దేవుడు మార్పులేనివాడు లేదా మారనివాడు అని లేఖనాలు ఎలా బోధిస్తాయో ఉద్ఘాటిస్తారు. సంఖ్యాకాండము 23:19, యెషయా 46:10, మరియు యాకోబు 1:17 వంటి లేఖన భాగాలలో ఆయన యొక్క మార్పులేని గుణాలు, శాశ్వతమైన ప్రణాళికలు మరియు ఆయన నిబంధనల మీద వారు దృష్టిపెట్టారు. మరియు మనము అదే మార్పులేని దేవుని సేవించుచున్నాము గనుక, దేవుడు క్రొత్త నిబంధన ప్రజల నుండి ఆశించే వాటిలో మరియు నేడు మన నుండి ఆశించే వాటిలో చాలా సారుప్యతలు ఉంటాయని మనం భావించాలి. హెబ్రీయులకు 13:7-8ను వినండి:

> మీకు దేవుని వాక్యము బోధించి, మీపైని నాయకులుగా ఉన్నవారిని జ్ఞాపకము చేసికొని, వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు, వారి విశ్వాసమును అనుసరించుడి. యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటేరీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును (హెబ్రీయులకు 13:7-8).

ఇక్కడ "నాయకుల ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు, వారి విశ్వాసమును అనుసరించుడి" అని హెబ్రీ రచయిత తన శ్రోతలను ఆదేశించాడు. "యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటేరీతిగా ఉన్నాడు" అని ఆయన చెప్పినప్పుడు, దేవుని మార్పులేని విషయమును జ్ఞాపకం చేస్తూ ఈ అభిప్రాయముకు మద్దతు ఇచ్చాడు. గతము నుండి ఆయన శ్రోతలు తమ నాయకుల యొక్క విశ్వాసాన్ని అనుసరించినట్లైతే వారు ధైర్యంగా ఉంటారు, యేసు మార్పులేని వాడు గనుక తమ దినాలలో కలుగు ఇటువంటి ఫలితములనే వారు కూడా చూస్తారను నమ్మకం వారికి ఉంటుంది.

క్రొత్త నిబంధన యొక్క వాస్తవిక శ్రోతలవలెనే, మనము కూడా పాపమునకు ప్రాయశ్చిత్తము చేసిన క్రీస్తు మరణం తరువాత కాలములో జీవిస్తున్నాము. మొదటి శతాబ్దపు విశ్వాసుల మాదిరిగానే మనము కూడా క్రీస్తుతో కూడా తిరిగిలేచాము. పాత నిబంధనలో జరిగినదానికంటే మించి దేవుని ఆత్మ కుమ్మరించబడిన యుగములో మనము జీవించుచున్నాము. యేసు బోధించిన ప్రతి విషయమును భూదిగంతముల వరకు వ్యాపింపజేసే అదే లక్ష్యమును కలిగి క్రీస్తు యొక్క శరీరములో భాగంగా



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ఉన్నాము. క్రొత్త నిబంధన కాలమునుండి మనలను వేరుచేసే చారిత్రిక దూరం ఉన్నప్పటికీ, క్రొత్త నిబంధనను మన కాలముకు అనువర్తించుకోవాలను ఉద్దేశముతో మార్పులేని సృష్టికర్త ఈ విధమైన శకము కొనసాగింపులను స్థాపించాడు.

ఇప్పటివరకు మనము కొన్ని శకములను మరియు మన కాలముకు క్రొత్త నిబంధన కాలముకు మధ్యనున్న కొన్ని కొనసాగింపులను చూశాము గనుక, ఇప్పుడు క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును జాగ్రత్తగా అధ్యయనం చేయడానికి అవసరమగు క్రొత్త నిబంధనలోని కొన్ని విచ్ఛేధములను కూడా చూద్దాం.

## విచ్ఛేధములు

ఖచ్చితంగా చెప్పాలంటే, క్రొత్త నిబంధన కాలముకు మరియు మన కాలముకు మధ్యనున్న శకముల విచ్ఛేధములు పాత నిబంధన కాలముకు మరియు మన కాలముకు మధ్యనున్న శకము విచ్ఛేధములవలె బలమైనవి కావు. ఏదేమైనా, క్రొత్త నిబంధనను అధ్యయనము చేయునప్పుడు, మనము జ్ఞాపకం ఉంచుకోవలసిన ముఖ్యమైన వ్యత్యాసాలు ఉన్నాయి.

ఎఫెసీయులకు 2:20లో, అపొస్తలుడైన పౌలు ఇలా చెప్పినప్పుడు ఒక ముఖ్యమైన శకముల విచ్ఛేధమును ప్రస్తావించాడు:

> [సంఘము] క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద కట్టబడింది (ఎఫెసీ.2:20).

ఇక్కడ, క్రీస్తుయేసు స్వయంగా మూలరాయియై యుండగా అపొస్తలులు మరియు ప్రవక్తలు వేసిన పునాదిమీద కట్టబడిన సంఘముకు మరియు చరిత్రయంతటా ఉన్న సంఘముకు మధ్య వ్యత్యాసం చూపించాడు.

ఈ పాఠంలో మునుపు మనము చెప్పినట్లుగా, క్రీస్తుకు మరియు ఆయన అపొస్తలులకు ప్రవక్తలకు మన మీద ఉన్న ఆధారిత అధికారమును సంఘము సుమారు 2,000 సంవత్సరాలుగా గుర్తించింది. కాని వారు భౌతికంగా మనతో లేరు అనే విషయాన్ని కూడా మనం గుర్తించాలి. ఈ వాస్తవము క్రొత్త నిబంధన కాలముకు మరియు మన కాలముకు మధ్య అనేక విచ్ఛేధములను సృష్టిస్తుంది.

మొదటిగా, యేసు మరియు ఆయన అపొస్తలులు మరియు ప్రవక్తలు చేసిన అనేక అద్భుతకార్యములు క్రొత్త నిబంధనలో ఉన్నాయి. అటువంటి అద్భుతకార్యములు చేసే సామర్థ్యము యేసును మరియు ఆయన అపొస్తలులను సంఘపు అధికారులుగా మరియు ఆరంభ నాయకులుగా ప్రత్యేకపరచింది. నేడు కూడా దేవుడు సంఘములో అతీంద్రియముగా ఆయన పని కొనసాగించుచున్నాడు, కాని అద్భుతాలను క్రొత్త సంఘ నాయకుల అధికారమును గుర్తించే మార్గంగా మనం చూడము. బదులుగా, నేడు సంఘములో అధికారం క్రొత్త నిబంధన ప్రామాణికత ద్వారా స్థాపించబడింది. మరియు ఈ కారణమును బట్టి, ఈ ప్రామాణికత మన కాలముకు ఏ విధముగా వర్తిస్తుందో అధ్యయనము చేయుటకు మనం జాగ్రత్త వహించాలి.

రెండవదిగా, క్రొత్త నిబంధన కాలములో, యేసు యొక్క అపొస్తలులు మరియు ప్రవక్తలను ప్రత్యక్షంగా అడుగుట సాధ్యమయ్యేది. క్రైస్తవుల ప్రశ్నల సమాధానము కొరకు మరియు మార్గనిర్దేశం కొరకు వారు అపొస్తలులు మరియు ప్రవక్తలను అడిగేవారు. ఉదాహరణకు, 1 మరియు 2 కొరింథీయులకు

మరియు ఫిలేమోను పత్రికలో క్రీస్తు అనుచరుల నివేదనలకు పౌలు స్పందించిన విధానములో దీనిని మనం చూస్తాము. అంతేకాక, క్రొత్త నిబంధన కాలములో, అపొస్తులుల కార్యములు 15లో యెరూషలేము సభవలెనే, సంఘ-విస్తృత అంశాలు సంఘము యొక్క ఆధారిత నాయకుల పరస్పర చర్చ ద్వారా నిర్ణయించబడేవి. కాని నేటి మన కాలములో, ఈ ఆధారిత అధికారులు మన మధ్య సజీవంగా లేరు. కాబట్టి, మనము క్రొత్త నిబంధన అధ్యయనము మీద ఆధారపడి అది మన కాలముకు ఎలా వర్తిస్తుందో చూడాలి.

మూడవదిగా, మనము క్రొత్త నిబంధనను అధ్యయనము చేయునప్పుడు, ప్రత్యేకముగా సంఘము యొక్క ఆరంభ కాలముకు ప్రాముఖ్యమైన వేదాంత ఉద్ఘాటనలను క్రొత్త నిబంధన రచయితలు కలిగియున్నారు, కాని అవి మన కాలముకు సంబంధించినవి కాకపోవచ్చు అనే సత్యమును మనం పరిగణించాలి.

దేవుని ప్రజలు పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన విశ్వాసముకు మధ్య పరివర్తన చెందుతున్న కాలములో క్రొత్త నిబంధన వ్రాయబడింది. ఈ కారణమును బట్టి, క్రొత్త నిబంధనలో చర్చించబడిన అనేక విషయాలు క్రీస్తు అనుచరులు పాత నిబంధన పద్ధతులతో మరియు యూదుల సాంప్రదాయాలతో ఏ విధంగా సంబంధం కలిగియున్నారో వివరిస్తాయి. క్రైస్తవుడు సున్నతి పొందాలా? వారు యూదుల ఆహార నియమాలు పాటించాలా? క్రీస్తు అర్పించిన అంతిమ ప్రాయశ్చిత్తము తరువాత దేవాలయంలో జంతువుల బలి కొనసాగింపును క్రైస్తవులు ఏ విధంగా అర్థం చేసుకున్నారు? యూదుల వేడుకలు మరియు పండుగలు సంఘ జీవితంలో ఎలా చేర్చబడ్డాయి? వాస్తవానికి, ఈ ఆధారిత వేదాంత విషయాలు చాలాకాలం క్రితమే పరిష్కరించబడ్డాయి. మరియు నూతన నిబంధన యొక్క ఆరంభ కాలము ముగిసిన తరువాత, క్రైస్తవ సంఘము ఇతర సవాళ్లను చర్చించింది.

మనం క్రొత్త నిబంధన చదివినప్పుడు, శకముల విచ్ఛేధములను అధిగమించడం కష్టంగా ఉంటుంది. కాని, క్రొత్త నిబంధన యొక్క సమాధానములను ఈ ప్రాచీన వేదాంత వివాదాలకు అనువర్తించాలనుకుంటే, మనం కష్టపడి ఈ వాక్యభాగములను జాగ్రత్తగా అధ్యయనం చేయాలి.

> **ఒకరు బైబిలు చదివినప్పుడు, దానిని ఎల్లప్పుడు వాస్తవిక సందర్భములో చదవాలి. ఆ విధంగా చేసినప్పుడు, కొన్నిసార్లు వారు అనుభవిస్తున్న శ్రమలను మనము గ్రహించలేము ఎందుకంటే అవి నేడు మనం అనుభవిస్తున్న శ్రమలకు భిన్నంగా ఉంటాయి. కాబట్టి, ఉదాహరణకు, పాత నిబంధనలోని, నిబంధన అంశాలన్నీ పాత నిబంధన ఆధీనములో జీవిస్తున్న ఇశ్రాయేలుకు సంబంధించినవి, – మరియు అటు తరువాత క్రీస్తు వచ్చాడు గనుక, దాని యొక్క నెరవేర్పులు – సంఘము చర్చించవలసిన ప్రధాన వేదాంత అంశాలుగా ఉన్నాయి. పాత నిబంధన ఆకాంక్షల మధ్య అనుబంధం ఏమిటి? సంఘములో అది ఎలా నెరవేరింది? యూదులకు మరియు అన్యులకు మధ్య సంబంధం ఏమిటి? మరియు అలా చెప్పడంలో కూడా, మనం ఎల్లప్పుడు ఆ విధంగా ఆలోచన చేయము, ఎట్లనగా మొదటిగా లేఖనమునకు తిరిగివెళ్ళే, తనదైన పదాలలో దానిని అర్థం చేసుకునే, తనదైన నేపథ్యంలో, తనదైన సమర్పణలో అర్థం చేసుకునే, నిబంధనలు ఎలా పని చేస్తాయి, క్రీస్తులో అవి ఎలా నెరవేర్పులోనికి తేబడ్డాయి, ఆ తరువాత అవి మనకు**

ఎలా అన్వయింపబడగలవు అనే విషయాలను ఆలోచించే ఒక మంచి పనిని చేయాలి.

— డా. స్టీఫెన్ జె. వెల్లం

శకముల పరిగణలో కొనసాగింపులను మరియు విచ్ఛేధములను చూశాము గనుక, ఇప్పుడు మనము కొన్ని సాంస్కృతిక పరిగణలను చూద్దాము.

## సాంస్కృతిక

మనము సంస్కృతిని గూర్చి మాట్లాడుకునేప్పుడు, పంచుకొనే భావనలు, ప్రవర్తనలు మరియు భావోద్రేకముల నుండి అభివృద్ధి చెందుతున్న మానవ సమాజాల పద్ధతులు మన మనస్సులో ఉంటాయి. కళ, ఫ్యాషన్, సాంకేతికత, రాజకీయ నిర్మాణాలు, మరియు మానవుల పరస్పర చర్యల వంటి ఇతర విషయాలలో సంస్కృతి వ్యక్తపరచబడుతుంది. మరియు మనము క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును అధ్యయనము చేయునప్పుడు, మొదటి శతాబ్దంలో మరియు మన కాలములో ఈ సాంస్కృతిక కోణాలను మనం పరిశీలన చేయాలి.

సాంస్కృతిక పరిగణలను పరిశీలన చేయునప్పుడల్లా, మనం సాంస్కృతిక కొనసాగింపులు మరియు విచ్ఛేధములు రెండింటినీ పరిశీలన చేయాలి. కొన్నిసార్లు, ఇది అంత సులభమైన పని కాదు. కాబట్టి, జాగ్రత్తగా పరిశీలన చేయడానికి మనం సిద్ధంగా ఉండాలి. సాంస్కృతిక కొనసాగింపుల విషయములో ఇది ఎలా నిజమైయున్నదో మొదట చూద్దాము.

### కొనసాగింపులు

ప్రతి సంస్కృతి భిన్నంగా ఉంటుంది మరియు ఆ భిన్నత్వాలు తాత్కాలిక మరియు భౌగోళిక దూరమును బట్టి మారుతుంటాయి అని మనందరికీ తెలుసు. కాని ఈ వ్యత్యాసాలను మనం గుర్తించినంతవరకు, ప్రతి మానవ సంస్కృతి ఒకే ప్రపంచంలో ఉంది. ఈ వాస్తవము కాలము మరియు భౌగోళికములో కూడా అనేక సాంస్కృతిక కొనసాగింపులను సృష్టిస్తుంది. భూమియందున్న ప్రతి సంస్కృతి మానవుల స్వభావమును బట్టి, భౌతిక, సహజ పర్యావరణమును బట్టి రూపించబడుతుంది. మరియు ఈ కారకాలు సమానంగా ఉన్నందున, ఈ సంస్కృతి పద్ధతులు కూడా సమానంగా ఉంటాయి. దీనిని గూర్చి ప్రసంగి 1:9 చెప్పినట్లే:

> మునుపు ఉండినదే ఇక ఉండబోవునది; మునుపు జరిగినదే ఇక జరుగబోవునది; సూర్యుని క్రింద నూతనమైన దేదియు లేదు (ప్రసంగి 1:9).

ఈ వెలుగులో, మనము పైపైన కనిపించే భిన్నత్వాలను చూసినప్పుడు, మన కాలముకు మరియు క్రొత్త నిబంధన కాలముకు మధ్య సంస్కృతి యొక్క అనేక సారూప్య లక్షణాలను మనము కనుగొంటాము. క్రొత్త నిబంధన కాల ప్రజలు చేసినట్లే మనము వస్త్రములు ధరిస్తాము, కళను ఆనందిస్తాము, కుటుంబాలు కలిగియున్నాము, ప్రభుత్వాలను స్థాపిస్తాము, మరియు నేరాలను

శిక్షిస్తాము. ఈ కారణమును బట్టి, మొదటి శతాబ్దముకు మరియు మన కాలముకు మధ్య సంస్కృతి యొక్క అనేక సారూప్యతలను చూడడం చాలా సులభమైయున్నది.

ఉదాహరణకు, యోహాను 4:6-7లో యేసు సమరయ స్త్రీతో మాట్లాడిన సన్నివేశాన్ని తీసుకోండి.

> అప్పటికి ఇంచుమించు పండ్రెండు గంటలాయెను. సమరయ స్త్రీ ఒకతె నీళ్ళు చేదుకొనుటకు అక్కడికి రాగా యేసు "నాకు దాహమునకిమ్మని" ఆమె నడిగెను. (యోహాను 4:6-7).

ఈ సన్నివేశము యొక్క అనేక సాంస్కృతిక కోణములను గూర్చిన వివరాలను మనలో చాలామందిమి వినియుంటాము. యేసు కాలములో యూదులు సమరయులను "అపవిత్రము"గా యెంచి, వారితో సహవాసం చేయడానికి నిరాకరించినప్పటికీ, యేసు సమరయ స్త్రీని కలిసి ఆమెతో మాట్లాడాడు.

ఇప్పుడు, ఆధునిక పాఠకులుగా సమరయులను గూర్చి మనకు ఎటువంటి భావనలు లేవు. మరియు ప్రజలు ఆచారబద్ధంగా శుభ్రంగా ఉన్నారా లేదా అనే విషయమును గూర్చి మనం ఆలోచన చేయము. అయినప్పటికీ కూడా, ఈ బైబిలు దృష్టాంతముకు మరియు మన కాలములోని సాంఘిక దురభిమానములకు మధ్య ముఖ్యమైన సారుప్యతలను చూడడం కష్టమేమీ కాదు. దురదృష్టవశాత్తూ, ఈ విషయంలో నేటి ప్రజలకు మరియు మొదటి శతాబ్దపు ప్రజలకు మధ్య ఎటువంటి తేడా లేదు. మరియు క్రొత్త నిబంధన ప్రజలవలెనే మనము కూడా అదే ప్రపంచంలో జీవిస్తున్నాము గనుక, వ్యత్యాసాలు ఉన్నప్పటికీ, మన ఆధునిక సాంస్కృతిక అనుభవాలకు పోలికలను సులభంగా గుర్తించగలము.

సాంస్కృతిక పరిశీలనలలో మనకు మరియు క్రొత్త నిబంధనకు మధ్య సాంస్కృతిక కొనసాగింపులు ఉన్నాయని గ్రహించడం ముఖ్యమైనప్పటికీ, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రము యెడల మన అవగాహనపై సాంస్కృతిక విచ్ఛేధముల ప్రభావమును గూర్చి కూడా మనము తెలుసుకోవాలి.

## విచ్ఛేధములు

> లేఖనముపై మనకున్న అవగాహన ఏమిటంటే అది దేవుని వాక్యం, మరియు లేఖనము యొక్క తుది రచయిత పరిశుద్ధాత్ముడు. అటువంటి గొప్పపదాలతో లేఖనమును గూర్చి మనం ఎల్లప్పుడు మాట్లాడుతాము, గనుక కొన్నిసార్లు ఇలాంటి ప్రశ్నలు తలెత్తుతాయి, లేఖనాలకు మించి ఏదైనా మనకు ఎందుకు అవసరం? సంస్కృతి, నేపథ్యాలు మరియు భాషలను మనం ఎందుకు అధ్యయనం చేయాలి? స్వయంగా లేఖనాలే మనకు ఉన్నప్పుడు, మరియు అవి దేవుని వాక్యమైనప్పుడు, అవి మనకు సరిపోవా? పరిశుద్ధాత్ముడు తుది రచయిత అని మనం అర్థం చేసుకున్నాము, కాని పరిశుద్ధాత్ముడు మానవ రచయితల ద్వారా పనిచేసి చారిత్రిక సందర్భాలలో లేఖనాలను మనకు ఇచ్చాడు. కేవలం ప్రతిపాదనల జాబితాగా లేఖనము మన యెదుట లేదు. చట్టము వెంబడి చట్టము, చేయవలసినవి మరియు చేయకూడనివి కలిగిన జాబితాగా ఒక చట్టబద్ధమైన కోడ్ బుక్ గా లేఖనము మన యెదుట లేదు. కేవలము జ్ఞానసూక్తులే – అనగా ఒక నీతి

> వాక్యము, ఒక సూత్రము, ఒక దాని తరువాత మరొక సామెత – కలిగియున్న లేఖనమే మనకు లేదు మరియు వీటినుండే మనం ఏదో విధంగా సత్యమును రాబట్టుటలేదు. ఈ విషయాలు లేఖనములలో ఉన్నప్పటికీ కూడా, లేఖనములు దేవుని యొక్క ప్రత్యక్షతలైయున్నవి, దేవుని యొక్క ప్రత్యక్షత మరియు చరిత్రలో దేవుని క్రియల యొక్క ప్రత్యక్షతలైయున్నవి. లేఖనమును గూర్చిన మన అవగాహనను మనము కొన్నిసార్లు చరిత్రలో మానవ రచయితల పదాలలో ఇవ్వబడిన దేవుని వాక్యముగా చెప్తుంటాము. మరియు "చరిత్రలో" అనే ఈ భాగమే మనకు చాలా ప్రాముఖ్యమైయున్నది. లేఖనములు వ్రాయబడిన సాంస్కృతిక నేపథ్యాన్ని మనం అర్థం చేసుకోలేకపోతే, ఆ భాషను అర్థం చేసుకోలేకపోతే, లేఖనములు చాలా సులువుగా తప్పుగా అవగాహన చేసుకొనబడతాయి.
>
> డా. ఎడ్వర్డ్ యం. క్యాజిరియన్

వాస్తవికతలో, నేటి మనకాలపు మరియు క్రొత్త నిబంధన కాలపు సాంస్కృతిక నేపథ్యాలు చాలా విభిన్నమైనవిగా ఉన్నాయి. క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును విశదపరచి అన్వయించుటలో ఆ నేపథ్యాలు మనకందించే అడ్డంకులను అధిగమించుటకు మనం చాలా కష్టపడి పనిచేయవలసి ఉంటుంది.

సాంస్కృతిక విచ్ఛేధమునకు అత్యంత స్పష్టమైన ఉదాహరణలలో ఒకటి క్రొత్త నిబంధన వ్రాయుటకు ప్రయోగించబడిన భాష. పోల్చి చూసినట్లైతే, క్రీస్తును వెంబడించే వారిలో నేడు కేవలం కొద్దిమంది మాత్రమే మూల గ్రీకు భాషలో క్రొత్త నిబంధనను చదవగలరు.

దీనికి మించి, మొదటి శతాబ్దపు సాహిత్య ఆనవాయితీలు మరియు క్రొత్త నిబంధన రచయితలచే ప్రయోగించబడిన పాతనిబంధనపు హెబ్రీ మరియు గ్రీకు అనువాదములను మనం పరిగణనలోనికి తీసుకోవాలి. ఆనాటి రాజకీయ, ఆర్థిక మరియు విశాలమైన సాంఘిక ఆచారముల విషయములపై మనకున్న అజ్ఞానమును కూడా మనం అధిగమించాలి. ఈ కార్యములకు మనలను మనం సమర్పించుకొంటేనే గాని క్రొత్త నిబంధనకు మరియు మన కాలమునకు మధ్యగల విచ్ఛేధములను మనం సరిచేయలేము.

> లండన్ ప్రాంతంలో ఒక అమోఘమైన నానుడి ఉండేది. దీనినే "అంతరమును చూడండి" అంటారు. భూగర్భ మార్గము నుండి ఎత్తుగా ఉన్న ప్రదేశమునకు ప్రవేశించేటప్పుడు, ఆ రెండిటి మధ్య అంతరం ఉంటుంది గనుక ఈ హెచ్చరిక నిరంతరం అక్కడ చెప్తూ ఉంటారు. "అంతరమును చూడండి." "అంతరమును చూడండి." క్రొత్త నిబంధనను మనం బోధిస్తూ ప్రకటిస్తూ ఉన్నప్పుడు క్రొత్త నిబంధన యొక్క సాంస్కృతిక నేపథ్యం ఎందు నిమిత్తం ప్రాముఖ్యమో అని పరిగణించే క్రమంలో మనం "అంతరమును చూడాలి." అప్పటికి మరియు ఇప్పటికి మధ్య అంతరము ఉంది. ప్రయోగించబడిన భాషలో అంతరం ఉంది. సాంఘిక గుర్తింపులు కలుగజేయబడిన విధానములో అంతరం ఉంది. బంధుత్వాలు అర్థంచేసుకొనబడిన విధంలో అంతరం ఉంది. 2,000 సంవత్సరాలకు మరియు నేటి జీవనమునకు అన్ని కోణాలలో అంతరం ఉంది. ఆ అంతరమును మనం

> పట్టించుకోకున్నట్లయితే, మన సొంత సంస్కృతితో, మన సొంత విషయపరిజ్ఞానముతో ఆ అంతరమును నింపుతాము. ప్రస్తుతము వాక్యము మన జీవితాలకు ఎలా అన్వయింపబడగలదో చూచుటకు దానిని వినడానికి బదులు, మనము ముందుది వెనుక చేస్తుంటాం. వాక్యమును అర్థం చేసికొనుటకు మన జీవితమునే ఒక విధానముగా చేసుకుంటాం. వాక్యము మనతో మాట్లాడుటకు బదులు మనమే వాక్యములోనికి మాట్లాడుతుంటాం. కాబట్టి మనం కొన్ని విషయాలను కోల్పోతుంటాం... మూల సందేశము ప్రేరేపితమైనదని మనము నమ్మినట్లయితే, మన సొంత సాంఘిక పరిగణనలను వాక్యముపై అన్వయించకుండా, దేవుని వాక్యమును వినునట్లు అంతరమును చూచుటకు మనం ప్రయత్నిస్తాం.
>
> డా. మార్క్ ఎ. జెన్నింగ్స్

శకము పరిగణనలు సాంస్కృతిక పరిగణనల కొనసాగింపులు మరియు విచ్ఛేధములను మన మనస్సులో ఉంచుకొని, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును జాగ్రత్తగా అధ్యయనం చేయాలని వ్యక్తిగత పరిగణలు కూడా ఎలా మనలను కోరతాయో చూద్దాము.

## వ్యక్తిగతమైన

ప్రజలందరూ ఖచ్చితంగా ఒకేవిధంగా ఉండరు అని మన సాధారణ అనుభవము నుండి మనకందరికీ తెలుసు. ఒకే సంస్కృతిలో జీవించే ప్రజలు కూడా ఒకే విధంగా ఉండరు. తరచూ, సుదూర ప్రదేశాల ప్రజలను మనం కలసినప్పుడు లేదా గతములోని ప్రజలను గూర్చి మనం చదివినప్పుడు, అందులో మానసిక, భావోద్వేగ, మరియు ఆత్మీయమైన భేదాలు చాలా ఎక్కువగా ఉంటాయని గ్రహిస్తాము. మనందరికీ వివిధమైన అనుభవాలు, బలాలు, భయాలు, ప్రతిభలు, ఆత్మీయ ప్రవృత్తులు ఉన్నాయి; ప్రజల మధ్య గల భేదాల జాబితా చాలా సుదీర్ఘమైనది. కాబట్టి, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును మనం అధ్యయనం చేసేటప్పుడు మన కాలములోని ప్రజలకు మరియు క్రొత్త నిబంధన కాలములోని ప్రజలకు మధ్య గల సమాంతరాలు మరియు భేదాలను సరిగా గమనించాలి.

మన మునుపటి చర్చల ఆధారంగానే వ్యక్తిగత పరిగణనలను మనం చూడవచ్చు. మొదటిగా, ఆధునిక మరియు క్రొత్త నిబంధన ప్రజలకు మధ్య వ్యక్తిగత కొనసాగింపులు ఏవి? మరియు రెండవదిగా, వాటి మధ్య గల విచ్ఛేధములు ఏవి? కొనసాగింపులతో మనం ఆరంభిద్దాము.

### కొనసాగింపులు

బైబిలు నేపథ్యం నుండి, మనము అనుకొన్నట్లుగా క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును చదువుకొని అన్వయించుకొనుటలో మనం నిశ్చయతతో ఉండుటకు ప్రజల మధ్య సరిపడినన్ని సమాంతరాలు ఉన్నాయి. ఒక విధంగా, క్రొత్త నిబంధనలోని మానవులందరూ మరియు నేటి మానవులందరూ ఒకే విధమైన ప్రజలుగా ఉన్నారని లేఖనములు మనకు బోధిస్తున్నాయి. నేటికాలములో మనవలెనే, ఆనాటి

రచయితలు, శ్రోతలు మరియు ఇతర మానవ రూపాలు అన్నీ కూడా దేవుని పోలికెలోనే ఉన్నాయి. మనవలెనే వారు కూడా హేతువాదులు మరియు ఆలోచనగలవారు. నేడు మనవలెనే, వారు కూడా సంతోషం మరియు విచారంతో స్పందించారు. మరియు మనవలెనే, క్రీస్తు విమోచన అవసరమైయున్న పడిపోయిన మూర్తులు వారు. వారు పాపముతో పోరాడి, పడిపోయిన ఈ లోకంలో బాధను మరియు కష్టాలను భరించారు. క్రొత్త నిబంధన దినములలో క్రీస్తునందు విశ్వాసముంచినవారు నేడు మనం చేసినట్లుగానే తమ వ్యక్తిగత జీవితములలో దేవుని క్షమాపణ మరియు పరిశుద్ధాత్ముని ఆశీర్వాదము అనే కృపను అనుభవించారు. ఇవి మరియు అనేక ఇతర వ్యక్తిగత కొనసాగింపుల కారణంగా, మనం క్రొత్త నిబంధనను చదివినప్పుడు తరచుగా ఆ కాలపు ప్రజలతో మనం సునాయాసంగా అనుబంధించుకోగలుగుతాము.

ఉదాహరణకు, రోమీయులకు 9:1-3లో, ఈ క్రింది విధంగా తన తోటి యూదులపట్ల తన లోతైన భావాలను పౌలు వ్యక్తపరచాడు:

> నాకు బహు దుఃఖమును, నా హృదయములో మానని వేదనయు కలవు.
> క్రీస్తునందు నిజమే చెప్పు చున్నాను, అబద్ధమాడుట లేదు.
> పరిశుద్ధాత్మయందు నా మనస్సాక్షి నాతోకూడ సాక్ష్యమిచ్చుచున్నది.
> సాధ్యమైనయెడల, దేహసంబంధులైన నా సహోదరుల కొరకు నేను క్రీస్తునుండి వేరై శాపగ్రస్తుడనై యుండగోరుదును (రోమీయులకు 9:1-3).

ఈ వచనములు పౌలు యొక్క వ్యక్తిగతమైన, భావోద్వేగ అనుభవమును బయలుపరుస్తున్నాయి. తన భావములతో మనం గుర్తింపబడలేనంతగా పౌలు దినమునకు మరియు మన కాలమునకు మానవ వ్యక్తిత్వము అంతగా ఏమీ మారలేదు. క్రొత్త నిబంధన రచయితలు, శ్రోతలు మరియు ఇతర పాత్రధారులు అనుభవించిన దానిని మనం ఆకళింపు చేసుకొనుటకు ఇటువంటి వ్యక్తిగత కొనసాగింపులు మరింత సులువుపరుస్తాయి. మరియు వారి అనుభవాలను మనము నేటి దినమునకు అన్వయించుకోవచ్చు.

అదే సమయములో, క్రొత్త నిబంధనలోని వ్యక్తిగత పరిగణనలు అనేకమైన వ్యక్తిగత కొనసాగింపులను కలిగియుండగా, క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును అర్థం చేసికొని అన్వయించుకొనుట మనకు కష్టతరం చేయునట్టి అనేక వ్యక్తిగత విచ్ఛేధములు కూడా ఉన్నాయి.

## విచ్ఛేధములు

మనకు నేడు తెలిసిన దానికంటే ఎంతో భిన్నంగా ఉండే కొన్ని విధములైన ప్రజలను గూర్చి తరచు క్రొత్త నిబంధన సంబోధిస్తుంది, ఫలితంగా సరియైన అనుబంధాలను మనం వెదకలేకపోతున్నాం. వ్యక్తిగత, భావోద్వేగ ధోరణులు, చివరికి వయసు మరియు స్త్రీ పురుష బేదముల వంటి అంశాలు కూడా కొన్ని అడ్డంకులను కలిగిస్తాయి. వీటిని జాగ్రత్తతో కూడిన అధ్యయనంతో అధిగమించవచ్చు.

> మనందరి నేపథ్యాలలో, మనందరి నైసర్గిక పరిస్థితులలో కూడా ప్రజలను గూర్చి దేవుడు చింతిస్తూనే ఉంటాడు. బైబిలు ఆద్యంతం, బైబిలులోని వివిధ భాగాలలో వాస్తవంగా ఎన్ని విధములైన నేపథ్యాలు మరియు ఎన్ని విధములైన

> సంస్కృతులు ప్రస్తావించబడ్డాయి అని గమనించుట ద్వారా దీనిని మనం చూడగలం. మరియు ఇదే విధంగా, వారి నేపథ్యాలలో దేవుడు ఎట్లు వారితో మాట్లాడుతూ ఉన్నాడో అని ఒకసారి మనం అర్థం చేసుకుంటే, వారి నుండి మనం ఉదాహరణలను నేర్చుకోవచ్చు, మరియు వాటిని మన సొంత భిన్నమైన నేపథ్యాలలో పునఃఅన్వయించుకోవచ్చు. కొన్ని నేపథ్యాల కొరకు దేవుడు దృఢమైన రీతిలో వాటిని ఇచ్చాడు, మరియు అవి దృఢమైన విధాలలో మరియు ఆ కొన్ని నేపథ్యాలలో అన్వయించబడాలని దేవుడు ఆశిస్తున్నాడు. సరియైన విధాలలో వాటిని మనం పునఃఅన్వయించడానికి వాక్యములో ఉన్న సరియైన నియమములను పొందుకోవడం అనేది ప్రాముఖ్యమైయున్నది.
>
> డా. క్రెగ్ ఎస్. కీనర్

ఉదాహరణకు, ఎఫెసీయులకు 6:5, 9లో రెండు రకములైన ప్రజలను గూర్చి పౌలు నిర్దేశించాడు. ఆతడు అంటాడు:

> దాసులారా, యథార్థమైన హృదయముగలవారై భయముతోను వణకుతోను క్రీస్తునకువలె, శరీరవిషయమై మీ యజమానులైనవారికి విధేయులై యుండుడి... యజమానులారా,... ఆ ప్రకారమే వారియెడల ప్రవర్తించుడి (ఎఫెసీయులకు 6:5, 9).

ఈ వచనములను చదివినప్పుడు, ఎఫెసులోని సంఘములో ఉన్న దాసులకు మరియు యజమానులకు పౌలు చెప్పిన మాటల యొక్క మిడిమిడి అవగాహన మాత్రమే మనలో కలుగుతుంది. మనలోని అధికశాతం మంది ఒక్కసారి కూడా దాసులుగా లేదా యజమానులుగా ఉండినవారు కారు గనుక క్రీస్తునందు ఈ సహోదరులు మరియు సహోదరీలు ఎదుర్కొన్న తీవ్రమైన పోరాటాలను గూర్చి మనము కలిగియుండు అవగాహన పరిమితమైనదిగా ఉన్నది.

నేడు మనమున్నట్లుగా కాక వీరు చాలా భిన్నమైన ప్రజలు. మరియు ఈ కారణాన, మొదటి శతాబ్దములో ఎఫెసువంటి స్థలములలో ఈ ప్రజలు అనుభవించిన దానిని అధ్యయనం చేయుటకు మనం విశేషంగా కృషి చేయాలి. అప్పుడు మాత్రమే నేటి కాలమునకు సరియైన అన్వయింపులను జాడతీసి ఈ వాక్యభాగంలో అందించబడిన పౌలు యొక్క వేదాంత దృక్పథాలను అర్థం చేసికొనగలుగుతాము.

> క్రొత్త నిబంధనను ఎట్లు అన్వయించాలో అని మనం అర్థం చేసుకొనే ప్రతీసారి, ఎల్లప్పుడూ తటస్థించవలసిన మూల పదము "నేపథ్యం." చెక్కలాగా, ఎండిపోయి కోయబడినట్లుగా లేఖనము యొక్క అన్వయింపు ఉండాలని మనం ఎంతగా అనుకున్నా, క్రొత్త నిబంధన కాలములలో కూడా ఇది జరుగలేదు. ఒక సందర్భంలో పౌలు, "అవును, తిమోతీ, సువార్త నిమిత్తము నీవు సున్నతిచేయబడాలి" అని చెప్తాడు. మరొక సందర్భంలో తన జతపనివారలలోని వేరొకనితో, "లేదు, సువార్త నిమిత్తము నీవు సున్నతి పొందనక్కరలేదు" అంటాడు. ఇది చూచి నేను చాలా

విభ్రాంతినొందుతుంటాను. కాబట్టి, సాంస్కృతిక నేపథ్యంపై ఆధారపడి మీరు అనుకుంటే ఒకే కార్యము సరియైనదీ కావచ్చు సరికానిదీ కావచ్చు. ఒక సందర్భములో, "తిమోతీ, యూదులను మనం గెలచునట్లుగా నీవు సున్నతి పొందాలి." అనగా అది సువార్త నిమిత్తమే. వేరొక నేపథ్యంలో, తీతుతో మాట్లాడుతూ, "నీవు సున్నతి పొందకూడదు ఎందుకంటే నీవు సున్నతినొందాలని భావించే ప్రజలు సున్నతి అనేది రక్షణ కొరకు అవసరమైనది అని అనుకొంటున్నారు, మరియు అది సువార్తకు వ్యతిరేకమైన ఆలోచన గనుక నీవు సున్నతి పొందకూడదు." కాబట్టి, మన ప్రస్తుత సాంస్కృతిక పరిస్థితి ఏమిటో మరియు బైబిలులోని నియమాలు దానికి ఎలా అన్వయింపబడతాయో మనం నిజంగా అర్థం చేసుకోవాలి. అనగా, మనం లేఖనమును ఎంతగా అర్థం చేసుకుంటామో అంతే ఎక్కువగా సంస్కృతిని మనం నిజంగా అర్థం చేసికోవాలి.

డా. డాన్ లఖీఖ్

క్రొత్త నిబంధన దినములలోని ఆరోగ్యవంతులు మరియు రోగులు, అంగవైకల్యంగలవారు, బలవంతులు, బలహీనులు, ధనికులు, పేదలు, యౌవనులు మరియు వృద్ధులు, తండ్రులు, తల్లులు, సహోదరీలు మరియు సహోదరులు తమ దినములో వారు ఎవరైయున్నారో దానికి అనుగుణ్యంగా క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రాన్ని ఆలింగనం చేసికొనవలసి యుండినవారు. ఒక విధంగానో ఇంకో విధంగానో, నేటి కాలములో కూడా క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రాన్ని అన్వయించే విధానాన్ని ఇవి మరియు ఇటువంటి అంశాలే ప్రభావితం చేస్తాయి. మరియు ఈ వ్యక్తిగత పరిగణనలన్నీ క్రొత్త నిబంధనను మనమంతా ఆసక్తితో అధ్యయనం చేయునట్లు చేస్తాయి.

## ముగింపు

ఈ పాఠంలో, క్రీస్తు అనుచరులు క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును ఎందుకు అధ్యయనము చేయాలి అను విషయమును మనము అన్వేషించాము. క్రొత్త నిబంధన ప్రేరణ మరియు అధికారమును చూశాము మరియు క్రొత్త నిబంధన దైవావేశము కలిగినది గనుక మనము దీనిని అధ్యయనము చేయాలి అను విషయమును అన్వేషించాము. అలాగే క్రొత్త నిబంధన కాలములకు మరియు మన కాలములకు మధ్యగల కాలానుగత, సాంస్కృతిక మరియు వ్యక్తిగత కొనసాగింపులు మరియు విచ్ఛేధములు ఏ విధంగా క్రొత్త నిబంధన వేదాంతశాస్త్రమును అవగాహన చేసికొని అన్వయించుకొనుటకు అవసరమైయున్నాయో కూడా మనం పరిగణించాము.

క్రొత్త నిబంధన అనునది సాధారణ దృష్టి కంటే ఎక్కువ శ్రద్ధను కోరే ఒక విధమైన గ్రంథము. తన సంఘమునకు దేవుని వాక్కుగా, దానిని మనము సాధ్యమైనంత మంచిగా అర్థం చేసికొనుటకు ఏమి అవసరమైననూ చేయుటకు సిద్ధంగా ఉండాలి. తరువాత పాఠంలో ఈ లక్ష్యమును సాధించడానికి అనేక



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రాముఖ్యమైన మార్గాలపై దృష్టి పెడదాము. మరియు మనము దృష్టిపెడుతుండగా, బైబిలులోని ఈ విభాగమును తరచి పరిష్కారముగా తెలుసుకొనుట ద్వారా వచ్చిన అనేక ఫలితాలను మనము చూద్దాము. క్రొత్త నిబంధన వేదాంతశాస్త్ర అధ్యయనము చేయుటకు మనను మనం ఎందుకు అర్పించుకోవాలో మరలా మరలా మనం చూస్తాము.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.